News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :357 | ఖమ్మం | ఆదివారం ఫిబ్రవరి 9, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

బీజేపీ 48... ఆప్ 22...
ఢిల్లీలో ముగిసిన ఓట్ల లెక్కింపు



- ఢిల్లీ అసెంబ్లీలో 70 సీట్లు
- ఈ నెల 5న అసెంబ్లీ ఎన్నికలు
- (ఫిబ్రవరి 8) ఓట్ల లెక్కింపు
- ఢిల్లీ పీఠం చేజిక్కించుకున్న బీజేపీ
- మట్టికరిచిన అధికార ఆప్
- కనీసం ఉనికిని చాటుకోలేకపోయిన కాంగ్రెస్



# వికసిత కమలం
# చీపురు చిత్తు

## ఓడిపోయిన కేజ్రీవాల్, సిసోడియా

### బొటాబొటి మెజార్టీతో గట్టెక్కిన సీఎం అతిశీ

చీపురు కొంప ముంచిన అవినీతి మరకలు
ఆప్‌కు కలిసి రాని సెంటిమెంట్ గేమ్
హస్తినలో ఖాతా తెరవని కాంగ్రెస్ పార్టీ

వివరాలు 2లో..

### సీఎంగా పర్వేశ్ సింగ్ వర్మ?



కేజ్రీని ఓడించిన లీడర్
మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడే ఈయన
వర్మతో అమిత్ షా భేటీ
రేసులో ఐదుగురు నేతలు

వివరాలు 2లో..

# 'ముస్లిం బీసీ పదం - తొలగిస్తాం..

## తెలంగాణలో రాబోయేది బీజేపీ సర్కారే..

ప్రభుత్వ ఏర్పాటుకు సానుకూల వాతావరణం
కాంగ్రెస్ మోసాలపై ప్రజల్లో ప్రచారం ఉధృతం
పార్టీ పదాధికారుల సమావేశంలో స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి

- 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ గెలుపు... తెలంగాణలోనూ విజయం సాధిస్తాం: కిషన్ రెడ్డి
- కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లోనూ బీజేపీ గెలుస్తుందని ధీమా
- ఢిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కార్ రాబోతుందన్న కేంద్రమంత్రి
- ఈ గెలుపుతో దక్షిణ భారతదేశంలోనూ బీజేపీకి ఊపు లభిస్తుందని వ్యాఖ్య
- ప్రజలకు 5రూపాయలిచ్చి..కేజ్రీవాల్ రూ.95 దోచుకున్నారు:కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



ఇచ్చిన హామీలు నెర వేర్చకుండా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అన్ని వర్గాలను మోసం చేసి బుజ్జగింపు రాజకీ యలకు పాల్పడుతున్నదని కేంద్రమంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్ని కల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై హైదరా బాద్ గోల్కొండ హోటల్లో కిషన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, అభ్యర్థులు, కీలక నేతలతో జరిగిన సమీక్షా సమా వేశంలో ఆయన మాట్లాడారు. బీసీలను కాంగ్రెస్ పార్టీ అవ మానిస్తూ అన్యాయం చేస్తోం దని దుయ్యబట్టారు.

వివరాలు 2లో..

# ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారు



- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జయభేరి
- ఆప్ ను చిత్తు చేసి ఢిల్లీ పీఠం చేజిక్కించుకున్న కాషాయ దళం
- విజయోత్సవ సభకు హాజరైన ప్రధాని మోదీ
- ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారని వెల్లడి
- అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారని విమర్శలు

గతంలో ఎన్నడూ లేనంతగా హోరా హోరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ మళ్లీ పాగా వేసింది. ఈ నేపథ్యంలో, ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారని అన్నారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చని పేర్కొన్నారు. పనితీరు ఆధారంగానే అనేక రాష్ట్రాల్లో మళ్లీ బీజేపీకే అధికారం ఇస్తున్నారని తెలిపారు. హర్యానాలో సుపరిపాలనకు నాంది పలికామని, మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలుగా అండగా ఉన్నామని మోదీ చెప్పారు. బీహార్ లో నితీశ్ కుమార్ కూడా ఎన్డీయేపై విశ్వాసం ఉంచారని, ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారని వివరించారు. బీజేపీ పథకాలు పేదలు, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉంటాయని స్పష్టం చేశారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా పూర్తయ్యే గ్యారెంటీ అని ఉద్ఘాటించారు.

వివరాలు 2లో..

# హైదరాబాద్‌లోని కొత్త ఫ్లైఓవర్లపై లోతుగా అధ్యయనం చేయాలి

- పలు ప్రాజెక్టులపై పురపాలక శాఖ, జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష
- మీరాలం చెరువుపై బ్రిడ్జి నిర్మాణానికి 90 రోజుల్లో డీపీఆర్ తయారు చేయాలన్న ముఖ్యమంత్రి
- రహదారుల విస్తరణపై పలు సూచనలు



హైదరాబాద్‌లో ప్రతిపాదిత ఫ్లైఓవర్ల నిర్మాణంపై సమగ్ర అధ్యయనం చేయా లని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలోని పలు అభివృద్ధి ప్రాజెక్టులపై పురపాలక శాఖ, జీహెచ్ఎంసీ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.మీరాలం చెరువుపై బ్రిడ్జి నిర్మాణానికి 90 రోజుల్లో సమగ్ర

వివరాలు 2లో..

# ప్రధానిపై ప్రజల విశ్వాసం మరోసారి రుజువైంది



దిల్లీ ఎన్నికల ఫలితాలతో ప్రధాని మోదీపై ప్రజలకున్న విశ్వాసం మరోసారి రుజువైందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అభిప్రాయపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో దిల్లీలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్రస్థాయికి చేరుతాయని శనివారం ఓ ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలిపేలా మోదీ పాలన సాగిస్తున్నారని,

వివరాలు 2లో..

# రేషన్ దరఖాస్తులపై గందరగోళం

- మీ-సేవ కేంద్రాలకు వెళ్లిన ప్రజలు
- వెబ్‌సైట్‌లో ఆప్షన్ తొలగించిన అధికారులు
- ప్రజాపాలన అర్జీలకే పరిమితమన్న పౌరసరఫరాల శాఖ

వివరాలు 2లో..




కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ విషయంలో పౌరసరఫరాల శాఖ వ్యవహరించిన తీరు ఆశావహులను గందరగోళానికి గురిచేసింది. అర్హులైన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని మీ-సేవ డైరెక్టర్‌కు లేఖ రాసిన ఈ శాఖ... 24 గంటలు గడవక ముందే

# తెలంగాణలో అధికారంలోకి వస్తామని బీజేపీ నేతలు కలలు కంటున్నారు

- ఢిల్లీ ఎన్నికలను తెలంగాణ ఎన్నికలతో పోల్చడం విడ్డూరమన్న మహేశ్ కుమార్ గౌడ్
- తెలంగాణలో బీజేపీ ఎప్పటికీ అధికారంలోకి రాదని వ్యాఖ్య
- కేజ్రీవాల్ స్వయంకృతాపరాధమే ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమికి కారణమన్న టీపీసీసీ చీఫ్



తెలంగాణలో అధికారంలోకి వస్తామని భారతీయ జనతా పార్టీ నేతలు కలలు కంటున్నారని, కానీ అవి పగటి కలలేనని తెలంగాణ పీసీసీ అధ్యక్షు డు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ

వివరాలు 2లో..

# చంద్రబాబు ప్రచారం చేసిన షహదరాలో.. 32 ఏళ్ల తర్వాత భాజపా విజయం



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 2న దిల్లీలోని షహదరా అసెంబ్లీ నియోజకవర్గంలో భాజపాకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా, అక్కడ 32 ఏళ్ల తర్వాత కాషాయ జెండా ఎగిరింది. 1993లో తొలిసారి ఇక్కడ భాజపా అభ్యర్థి రామ్‌నివాస్ గోయల్ గెలుపొందారు. తర్వాత 1998, 2003, 2008 ఎన్నికల్లో కాంగ్రెస్, 2013లో శిరోమణి అకాలీదళ్, 2015, 2020ల్లో ఆప్ గెలిచాయి. తాజా ఎన్నికల్లో భాజపా అభ్యర్థి సంజయ్ గోయల్ విజయం సాధించారు. ఈనెల 2న ఇక్కడ

వివరాలు 2లో..

# వికసిత కమలం చీపురు చిత్తు

ఢిల్లీ: హస్తిన పీఠం కమలానికి దక్కింది. పూర్తి స్థాయి మెజార్టీ సాధించిన బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. మొత్తం 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఈ నెల 5న ఎన్నికలు జరిగాయి. 47 చోట్ల బీజేపీ విజయం సాధించగా.. 23 చోట్ల ఆప్ గెలిచింది. ఆప్ చీఫ్ అరవింద్ కేజీ వాల్ ఓడిపోయారు. మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాకూ ఓటమి తప్పలేదు. ఢిల్లీ సీఎం అతిశీ బొటాబొటి మెజార్టీతో గట్టెక్కారు. సెంట్రల్ ఢిల్లీ, ఔటర్ ఢిల్లీలోనూ బీజేపీదే హవా చూపింది. ఔటర్ ఢిల్లీలోనూ ఆప్ తుడిచిపెట్టుకుపోయింది. అవినీతి కేసుల్లో చాలామంది నేతలు ఇరుక్కోవడం ఆప్కు వ్యతిరేకతగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవు తోంది. కేజీవాల్, మనీశ్ సిసోడియా లాంటి అగ్రనేతలు జైలుకు వెళ్లి రావడంతో పలువురు ఆప్ అగ్ర నేతలు బీజేపీలో చేరారు. దీంతో ఆయా స్థానాల్లో బీజేపీకి విజయావకాశాలు పెరిగాయి. మరోవైపు. ఢిల్లీ సీఎం అధికారిక నివాసం (శీష్ మహల్) నిర్మా ణంలో అవినీతి, లిక్కర్ స్కాం అభియోగాలు ఆప్ ప్రతిష్ఠను మరింత దిగజార్చాయి. పార్టీ అగ్రనేతలు అరవింద్ కేజీవాల్, మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్ పై అవినీతి ఆరోపణలు, అరెస్టులు పార్టీ ప్రతి ష్టను తీవ్రంగా దెబ్బతీశాయి. యమునా నదిని శు భ్రపరచడం, ఢిల్లీ రోడ్లను అందంగా తీర్చిదిద్దడం, పరిశుభ్రమైన నీటిని అందించడం లాంటి కేజీవాల్ హామీలు నెరవేరక పోవడం కూడా ఓటమి కారణ మని తెలుస్తోంది.

**ఓట్లను చీల్చిన కాంగ్రెస్!**

ఢిల్లీలో కాంగ్రెస్ ఒక సీటు మాత్రమే గెలుస్తుందనే అంచనాలున్నాయి. 2013 తర్వాత కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఆప్ వైపు మళ్లింది. ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్, ఆప్ వేర్వేరుగా పోటీ చేశారు. దీంతో ఆప్ కు మళ్లిన ఓట్లు కాంగ్రెస్ ఖాతాలో చేరడంతో చీపురు చిత్తయిందనే విమర్శలున్నాయి. 2024 లోక్సభ ఎన్నికల్లో ఆప్ ఢిల్లీలోని ఏడు సీట్లనూ కోల్పోవడం, పంజాబ్లో కేవలం మూడు సీట్లలో మాత్రమే విజయం సాధించడంతో పార్టీ బలహీనపడింది. ఉత్థాన పతనాల మధ్య ఎన్నికల్లో పోటీకి దిగడం ఓటమికి కారణమైందనే విశ్లేషణలున్నాయి.

# సీఎంగా పర్వేశ్ సింగ్?

**రేసులో ఐదుగురు నేతలు**

ఢిల్లీ: హస్తినలో అఖండ విజయాన్ని సాధించిన బీజేపీ సంబురాల్లో మునిగి తేలుతోంది. న్యూఢిల్లీ సెగ్మెంట్ నుంచి ఆప్ చీఫ్ కేజీవాల్ ను ఓడించిన పర్వేశ్ కే సీఎం పదవి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. కొద్ది సేపటి క్రితం కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వర్మతో భేటీ కావడంతో దాదాపు ఆయన పేరే ఫైనల్ చేసే అవకాశం ఉందనే చర్చ మొదలైంది. పర్వేశ్ వర్మ కేజీవాల్ ను ఓడించారు. 3 వేల 182 ఓట్లతో కేజీవాల్ పై గెలిచారు. ఇతను ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడే.

**రేసులో మరో నలుగురు**

ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రమేశ్ బిధూరి కూడా సీఎం రేసులో ఉన్నట్టు చర్చ జరుగుతోంది. ఢిల్లీ సీఎం అతిశీపై పోటీ చేశారు. చివరి వరకు గట్టి పోటీ ఇచ్చారు. కేవలం వెయ్యి ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఢిల్లీలోనే పుట్టి పెరిగిన రమేష్ బిదూరి.. వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ తరచూ వార్తల హెడ్ లైన్స్ లో ఉంటుంటారు. కాకపోతే ఓడిపోవటం అనేది రమేశ్ కు కొద్దిగా మైనస్ అయ్యే అవకాశం ఉంది. సుష్మా స్వరాజ్ కూతురు బన్సూరి స్వరాజ్ కూడా రేసులో ఉన్న ట్టు సమాచారం. ఈమె న్యూఢిల్లీ లోక్ సభ స్థానం నుంచి బీజేపీ ఎంపీగా ఉన్నారు. మోదీ, అమిత్ షాతో ఉన్న పరిచయాలు కలిసి వచ్చే అవకాశం ఉందనే ప్రచారం ఉంది. మరో వైపు అమేథి నుంచి పోటీ చేసి ఓటమి పాలైన సుష్మ స్వరాజ్ పేరు కూడా ఢిల్లీ సీఎం పదవికి పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. అయితే సుష్మ ఎమ్మెల్యేగా పోటీ చేయలేదు. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో బాగా పని చేయడం, గ్రౌండ్ వర్క్ తో పార్టీని విజయతీరాలకు చేర్చారనే టాక్ ఉంది. బీజేపీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న దుష్యంత్ గౌతమ్ పేరు కూడా ప్రముఖంగా వి నిపిస్తోంది. దళిత నాయకుడిగా పేరుంది. ఈ ఎన్ని కల్లోకరోల్ బాగ్ అసెంబ్లీ సీటు నుంచి పోటీ చేసిన దుష్యంత్ కుమార్ గౌతమ్.. ఆఫ్ అభ్యర్థి విశేష్ రవి చేతిలో ఓడిపోయారు. దళితుడికి పగ్గాలు అప్పగించాలని భావిస్తే దుష్యంత్ కు చాన్స్ దక్కే అవకాశం ఉంది.

# 'ముస్లిం బిసీ పదం – తొలగిస్తాం..

- మొదటి పేజి తరువాయి

హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అని విడగొట్టడమే మీ ఆదర్శమా? అని రాహుల్ గాంధీని నిలదీ శారు. అసలు హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అని రాజ్యాంగంలో ఎక్కడ చెప్పారని నిలదీశారు. తెలం గాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, అప్పుడు ముస్లిం బీసీ అనే పదాన్ని తప్పకుండా తొలగిస్తామని స్పష్టంచేశారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. అధికారం ఇచ్చేది సేవ చేయడానికి.. ప్రజలను మోసంచేయడానికి కాదు అని అన్నారు.ఇన్నాళ్లు ఢిల్లీలో అవినీతి ప్రభుత్వం నడిపారు. కేజ్రీవాల్ ప్రభుత్వం 5 రూపాయలు ప్రజలకిస్తే.. 95 రూపాయలు తన జేబులో వేసుకుందని విమర్శిం చారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ కాషాయం జెడా రెపరెపలాడింది. మోదీ సుపరి పాలనకు ప్రజల ఆశీస్సులు ఉన్నాయన్నారు కిషన్ రెడ్డి.. అందుకే ఢిల్లీలో మోదీ నాయకత్వానికి ప్రజలు పట్టం కట్టారని అన్నారు. 12ఏళ్లుగా ఢిల్లీకి పట్టిన శని గ్రహం ఇవాల్టితో వీడిపోయిందన్నారు. ఇన్నాళ్లుగా ఢిల్లీలో అవినీతితో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఇక నుంచి ఢిల్లీలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. అహంకారంతో విర్రవీగే ఎవరైనా ప్రజాక్షేత్రంలో కనుమరుగు కావాల్సిందే.. ప్రజలు డిసైడ్ అయితే రాహుల్ గాంధీ, కేజ్రీవాల్, కేసీఆర్ లు ఎవరైనా సరే కొట్టుకు పోవాల్సిందే అన్నారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ దీన స్థితి చూస్తే ఇవాళ జాలి కలుగుతోందన్నారు. రాహుల్ గాంధీపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులకే నమ్మకం లేదన్నారు కిషన్ రెడ్డి. గత 15ఏళ్లుగా ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ సాధించింది ఏమీ లేదన్నారు. ఒక్కసారి డక్కౌట్, రెండోసారి డబుల్ డెక్ గా, మూడోసారి గోల్డెన్ డక్కౌట్ గా మిగిలిపోయారని విమర్శించారు. నీతివంతమైన పాలన అందించడంలో కాంగ్రెస్, ఆప్ పార్టీలు విఫలం అయ్యాయన్నారు కిషన్ రెడ్డి. లిక్కర్ స్కాం జరిగిందని ఢిల్లీ ప్రజలు రుజువు చేశారు.. లిక్కర్ స్కాంలో వాస్తవాలను గ్రహించి కోర్టు తీర్పు ఇస్తుందని దేశ ప్రజలు నమ్మకంతో ఎదురు చూస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్, ఆప్ పార్టీలు ఎన్నో హామిలిచ్చిన మోదీ గ్యారంటిలనే ఢిల్లీ ప్రజలు నమ్మారు. మోడీ పాలనకు పట్టం కట్టారని అన్నారు. కేజ్రీవాల్ దేశంలో అతి పెద్ద అవినీతి పరుడని అన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. కేజ్రీవాల్ డ్రామాలను డిల్లీ ప్రజల అర్థం చేసుకున్నారని చెప్పారు. ఈ జన్మలో మోడీ ఆప్ పార్టీని ఓడించలేరు అంటూ అరవింద్ కేజ్రీవాల్ సవాల్ చేశారు. కేజ్రీవాల్ అహంకారపు సవాళ్లకు డిల్లీ ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని అన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై మాజీమంత్రి, బీఆర్ ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ఢిల్లీలో బీజేపీ గెలుపుకు కాంగ్రెస్ సహక రించిందని అన్న కేటీఆర్ వ్యాఖ్యలకు.. తెలంగాణలో కాంగ్రెస్ ఎలా అధికారంలోకి వచ్చిందో సమాధానం చెప్పాలన్నారు కిషన్ రెడ్డి. బీజేపీ అధికారంలోకి రావడానికి రాహుల్ గాంధీ కారణమా లేదా అనేది మేం చెబుతామని అన్నారు. కేజ్రీవాల్ పై తీవ్రస్థాయిపై విరుచుపడ్డారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. అన్న హాజారే ఉద్యమంలో కేజ్రీవాల్ ఓ కలుపు మొక్క అని విమర్శించారు. ఢిల్లీ ఎన్నికల ఫలి తాల తర్వాత అన్న హాజారే ఇచ్చిన స్టేట్ మెంట్ కు మద్దతు తెలుపుతున్నామన్నారు కిషన్ రెడ్డి.

# వైసీపీలో చేరనున్న ఉండవల్లి!

- మొదటి పేజి తరువాయి

ఉన్న విజయ సాయి రెడ్డి రాజ్యసభ సభ్యత్వానికి, పార్టీకి రాజీనామా చేసి రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్లు ప్రకటించినా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎటువంటి ఆందోళన చెందకుండా తనదైన శైలిలో స్పందించారు. పార్టీని బలోపేతం చేసే క్రమంలో భాగంగా పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని, పార్టీ నేతలు, కార్యకర్తల సమావేశాలను నిర్వహిస్తూ భరోసా ఇస్తున్నారు.

మరోవైపు గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్కు సన్నిహితంగా ఉన్న సీనియర్ నేతలను పార్టీలో చేర్చుకునేందుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో పలువురు సీనియర్ నేతలను జగన్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. వారితో సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ క్రమంలో ఇటీవల పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ను పార్టీలో చేర్చుకున్నారు. ఇదే బాటలో మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ కూడా వైసీపీ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారని, చేరిక ముహూర్తం కూడా ఖరారు అయినట్లు సమాచారం.జగన్మోహన్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన ఈ నెల 26న వైసీపీలో చేరనున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. దివంగత వైఎస్ఆర్కు అత్యంత సన్నిహితుడైన ఉండవల్లి అరుణ్ కుమార్ రాష్ట్ర విభజన అనంతరం క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అయితే పోలవరం ప్రాజెక్టు తదితర రాష్ట్ర సమస్యలపై మీడియా ముందు మాట్లాడటం, రాజకీయ విశ్లేషకుడిగా తమ అభిప్రాయాలను మీడియా ముందు చెప్పడం లాంటివి చేస్తూనే ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో జరిగిన మంచి కార్యక్రమాలను ప్రశంసిస్తూనే, కొన్ని నిర్ణయాలను తప్పుబడుతూ వచ్చారు.అయితే, ఉండవల్లి చేరిక వైసీపీకి నూతనోత్సాహం ఇస్తుందని ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఉండవల్లి బాటలోనే మరి కొందరు సీనియర్ కాంగ్రెస్ నేతలు వైసీపీలో చేరనున్నారని కూడా వార్తలు వినబడుతున్నాయి. అయితే ఉండవల్లి చేరికపై ఆయన నుంచి ఇంత వరకూ అధికారికంగా అయితే సమాచారం రాలేదు. జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించకపోవడంతో ఉండవల్లి చేరిక దాదాపు ఖాయమని భావిస్తున్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డితో ఉండవల్లి అరుణ్ కుమార్ దిగిన ఓ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఇక, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నూతన వ్యూహాలతో ముందుకు వెళ్తున్నారు. తరచు జిల్లాల వారీగా కార్యకర్తల సమావేశాలను నిర్వహించడం, గతానికి భిన్నంగా వీలు ఉన్నప్పుడల్లా మీడియా ముందుకు వచ్చి కూటమి ప్రభుత్వం వైఫల్యాలను విమర్శలు చేయడం, ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకతను ఆయుధంగా మలుచుకుని పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపుతున్నారు. ఉగాది తర్వాత జిల్లా పర్యటనల ద్వారా మళ్లీ జనాల్లోకి వెళ్లేందుకు జగన్ సిద్ధమవుతున్నారు.

## చంద్రబాబు ప్రచారం చేసిన షహదరాలో.. 32 ఏళ్ల తర్వాత భాజపా విజయం

- మొదటి పేజి తరువాయి

చంద్రబాబుతోపాటు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్లాల్ ఖట్టర్ ప్రచార వేదికను పంచుకున్నారు. ఆ సభలో అభ్యర్థి సంజయ్ గోయల్ మాట్లాడుతూ దిల్లీలో మద్యం కుంభకోణానికి పాల్పడిన ఆప్ మద్యాన్ని పంచితే, నేను మాత్రం ఇక్కడున్న ఆంధ్రప్రదేశ్వాసులకు చంద్రబాబు నాయుడిని అడిగి మరీ, మీ ఊళ్లలో సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

## తెలంగాణలో అధికారంలోకి వస్తామని బీజేపీ నేతలు కలలు కంటున్నారు

- మొదటి పేజి తరువాయి

ఎన్నికల ఫలితాలపై పలువురు తెలంగాణ బీజేపీ నేతలు స్పందిస్తూ, తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. వారి వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు.ఢిల్లీ ఎన్నికలు, తెలంగాణ ఎన్నికలకు చాలా తేడా ఉంటుందని ఆయన అన్నారు. ఢిల్లీలో ఎన్నికల ఫలితాలను చూసి బీజేపీ నాయకులు ఆనందిస్తున్నారని, కానీ మన రాష్ట్రంలో ఎప్పటికీ గెలవలేరన్నారు. ఢిల్లీ ఎన్నికలను పోల్చుతూ ఇక్కడి బీజేపీ నేతలు ఆనందపడటం విడ్డూరంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. అరవింద్ కేజ్రీవాల్ స్వయంకృతాపరాధమే ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమికి కారణమన్నారు.

## ప్రధానిపై ప్రజల విశ్వాసం మరోసారి రుజువైంది

- మొదటి పేజి తరువాయి

సంక్షేమాన్ని విస్మరించని అభివృద్ధి చర్యలతో దేశ ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు ఇస్తున్నారని కొనియాడారు. ప్రధాని నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో దేశ రాజధాని పాత్ర కీలకమని, ఈ తరుణంలో అక్కడ భాజపా విజయం స్వాగతించదగ్గ పరిణామమని పవన్ హర్షం ప్రకటించారు. 'వికసిత్ సంకల్ప్ పత్రం ద్వారా భాజపా ఇచ్చిన హామీలు దిల్లీవాసుల మెప్పు పొందాయి. మోదీపై ప్రజల విశ్వాసానికి ఈ విజయం ప్రతీక. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలిచ్చాయి. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఎన్డీయే పక్షాలను ఐక్యం చేయడంలో సఫలీకృతులయ్యారు. వారికి అభినందనలు' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## హైదరాబాద్లోని కొత్త ఫ్లైఓవర్లపై లోతుగా అధ్యయనం చేయాలి

- మొదటి పేజి తరువాయి

ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారు చేయాలని, 30 నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ చెరువుపై అధికారులు మూడు ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి సమర్పించారు. సుమారు 2.5 కిలోమీటర్ల మేర బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి పలు మార్పులు, చేర్పులు సూచించారు. రెండు రోజుల్లో మార్పులు, చేర్పులు చేసి పూర్తి సమాచారంతో తిరిగి రావాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. మీరాలం బ్రిడ్జిని ఒక ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. అదే సమయంలో, హైదరాబాద్లో రహదారుల విస్తరణకు సంబంధించి పలు సూచనలు చేశారు.

## ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారు

- మొదటి పేజి తరువాయి

"ఢిల్లీని వాతావరణ కాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమే అధికారంలో ఉంది. ఎన్డీయే పాలిత రాష్ట్రాలతో పోల్చితే ఢిల్లీలో పాలన ఎంత అధ్వానంగా ఉందో అందరూ చూశారు. అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అవినీతి కేసులో జైలుకు వెళ్లారు. అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే ఎన్నో సంవత్సరాల పాటు పోరాడారు. ఇవాళ ఆ అవినీతి పార్టీ ఓటమిపై అన్నా హజారే కూడా సంతోషిస్తున్నారు.

అభివృద్ధి వైపే ఉంటామని ఢిల్లీ ప్రజలు ఓటుతో ఘనమైన తీర్పు ఇచ్చారు. యమునా నది మనందరికీ పూజ్యనీయమైన నది. కానీ, ఆ నది పరిశుభ్రతను నిర్లక్ష్యం చేశారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న యమునా నదిని మేం ప్రక్షాళన చేస్తాం. యమునా నది పవిత్రతను కాపాడతాం. ఇది మోదీ గ్యారెంటీ" అంటూ ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ కాంగ్రెస్ పార్టీపైనా స్పందించారు. ఢిల్లీలో వరుసగా 6 ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతా తెరవలేదని ఎద్దేవా చేశారు. సున్నా సీట్లతో రెండు పర్యాయాలు హ్యాట్రిక్ కొట్టిన కాంగ్రెస్ కు గోల్డ్ మెడల్ ఇవ్వొచ్చని వ్యంగ్యం ప్రదర్శించారు. కాంగ్రెస్ నేతలను అర్బన్ నక్సల్స్ తో పోల్చారు. కాంగ్రెస్ నేతలు అర్బన్ నక్సల్స్ భాష మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రాల్లో వివిధ వర్గాల ప్రజలను రెచ్చగొట్టడమే కాంగ్రెస్ పని అని మండిపడ్డారు.

## రేషన్ దరఖాస్తులపై గందరగోళం

- మొదటి పేజి తరువాయి

తన నిర్ణయాన్ని మార్చుకుంది. 'ప్రజాపాలన'లో తీసుకున్న లిఖిత పూర్వక దరఖాస్తుల పరిశీలనకే పరిమితం కావాలని నిర్ణయించింది. గతేడాది నిర్వహించిన ప్రజాపాలన, ప్రజావాణి, గ్రామసభల్లో రేషన్కార్డులకు దరఖాస్తులు స్వీకరించారు. తాజాగా శుక్రవారం మీ-సేవ డైరెక్టర్కు పౌరసరఫరాల శాఖ లేఖ రాసింది. కొత్త రేషన్కార్డుల కోసం వచ్చే దరఖాస్తులను రాష్ట్రవ్యాప్తంగా అన్ని మీ-సేవా కేంద్రాల్లో స్వీకరించాలని పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం రాత్రి 8.30 గంటలకు మీ-సేవ వెబ్సైట్లో ఒక ఆప్షన్ సైతం ఇచ్చింది.దాంతో శనివారం ఉదయం అనేక మంది మీ-సేవ కేంద్రాలకు వెళ్లగా... ఆప్షన్ను తొలగించారని నిర్వాహకులు చెప్పడంతో దరఖాస్తుదారులు నిరాశతో వెనుదిరిగారు. ఈ అంశంలో గందరగోళం నెలకొన్న విషయాన్ని ప్రస్తావించగా... 'ప్రజాపాలన దరఖాస్తులను మాత్రమే ప్రాసెస్ చేస్తాం. ఈ దరఖాస్తులను మీ-సేవ ద్వారా ఆన్లైన్ చేయించడం మా ఉద్దేశం. మీ-సేవకు రాసిన లేఖలో కొంత కమ్యూనికేషన్ గ్యాప్ జరిగింది' అని పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారి ఒకరు స్పందించారు. ఇప్పటికే ఉన్న రేషన్కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్ల మార్పులు, చేర్పులకు మీ-సేవ నుంచి దరఖాస్తుల్ని స్వీకరిస్తున్నారు.

ఆ ప్రచారంలో నిజం లేదన్న ఈసీ: మీ-సేవలో రేషన్కార్డుల దరఖాస్తులను స్వీకరించకపోవడంపై జరిగిన ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని ఎన్నికల సంఘం స్పష్టంచేసింది. దరఖాస్తుల స్వీకరణ నిలిపివేయాలంటూ తాము ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఓ ప్రకటనలో తెలిపింది.

# ఎరుకుమాంబ దేవస్థానంలో ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 08 :** దొండపర్తి లోని శ్రీ ఎరుకుమాంబ అమ్మవారి దేవస్థానంలో శనివారం భీష్మ ఏకాదశి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. వి. రమాభాయి శనివారం ఉదయం శ్రీ అమ్మవారికి నారికేల అభిషేకాలు,విశేష పూజలు నిర్వహించి భీష్మ ఏకాదశి వేడుకలను జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో దేవస్థానంను సందర్శించి శ్రీ ఎరుకుమాంబ అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలో హరిహర నామ సంకీర్తన ఏకాహ మహొత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భజన బృందాలుచే గీతాలాపనలు,సంకీర్తనలు జరిగాయని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. వి. రమాభాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జి.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ పితాని సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ భూలోకమాంబ అమ్మవారి ఆలయ స్థిర ప్రతిష్ఠ మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 08:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి 8వ జోన్ 98 వ వార్డు వేపగుంట పరిధిలోని అప్పన్నపాలెంలో శ్రీశ్రీశ్రీ భూలోకమాంబ అమ్మవారి ఆలయ స్థిర ప్రతిష్ఠ మహొత్సవ కార్యక్రమంలో శనివారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ భూలోకమాంబ అమ్మవారి ఆలయ విగ్రహ యంత్ర శిఖర స్థిర ప్రతిష్ఠ మహొత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషమని ఆ అమ్మవారి కృప నగర ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవ పెతంగా శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారి నిత్య కళ్యాణం



**సి కే న్యూస్ విశాఖపట్నం సింహాచలం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 08 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# క్రికెటర్ త్రిషాను సన్మానించిన భద్రాచలం ప్రముఖులు..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఫిబ్రవరి 08,** ఇటీవల అండర్ 19 మహిళలు క్రికెట్ వరల్డ్ కప్ సాధించడంలో కీలక పాత్ర పోషించి, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ గా నిలిచిన భద్రాచలం పట్టణానికి చెందిన గొంగడి త్రిష ను శనివారం హైదరాబాదులో ఆమె నివాసము లో మర్యాదపూర్వకంగా కలిసిన యశోద నగేష్, సంక రాజేంద్రప్రసాద్ (బాబు), పూర్ణచంద్ర రావు, హనుమంతరావు, నాగేశ్వరరావు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి రాముల వారి జ్ఞాపికను అందజేశారు.

## ప్రచురణార్థం ప్రసారార్థం

# కేకే లైన్, అరకు సహా విశాఖ రైల్వే డివిజన్‌లో కొనసాగించాలి సిపిఎం డిమాండ్

**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 08 :** కేంద్రంగా విశాఖ డివిజన్ తో కూడిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం నిర్ణయించడాన్ని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ స్వాగతిస్తున్నది. దశాబ్దాలుగా సిపిఎం, వామపక్షాలు, ప్రజా సంఘాలు, రైల్వే ఉద్యోగ సంఘాలు, ఉత్తరాంధ్ర ప్రజల సమైక్య పోరాటం, ప్రజా ప్రతినిధుల కృషి విజయం ఇది. ఈ పోరాటంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని సిపిఎం అభినందిస్తున్నది. కేకేలైన్, అరకు తో సహా పాత వాల్తేరు డివిజన్ మొత్తాన్ని నూతన విశాఖ డివిజన్‌లో కొనసాగించాలని,రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డును విశాఖలో ఏర్పాటుచేయాలని, సౌత్‌కోస్ట్ జోన్‌కు అవసరమైన నిధులను కేంద్రం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నేడు విశాఖ రైల్వే స్టేషన్ వద్ద కార్యక్రమం నిర్వహించింది. ఈసందర్భంగా సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర ప్రజల సుదీర్ఘ పోరాటం ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దక్షిణకోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు నిర్ణయించడం హర్షనీయమన్నారు.ఈ జోన్ నిర్మాణం, కార్యకలాపాలు సకాలంలో చేపట్టేందుకు అవసరమైన నిధులను కేంద్రం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. కేంద్రం నిర్ణయించిన నూతన విశాఖ డివిజన్‌లో పాత వాల్తేరు డివిజన్‌లో కీలకంగా ఉన్న కొత్తవలస కిరండోల్ (కేకే లైన్) రైల్ మార్గాన్ని ఒరిస్సా రాష్ట్రం రాయఘడ డివిజన్‌లో కలిపేసారు. ఇది విశాఖ, ఉత్తరాంధ్ర, ఆంధ్రరాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు నష్టం కలుగజేసే చర్య. దీనిని సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తున్నది. దేశంలో గల అన్ని రైల్వే డివిజన్ల కన్నా వాల్తేర్ రైల్వే డివిజన్ ఆదాయం సముపార్జనలో మొదటిస్థానంలో ఉందన్నారు. సంవత్సరానికి 10,500 కోట్ల రూపాయలు ఆదాయం పొందుతున్నదంటే దీనికి కారణం సరుకు రవాణా, కేకే లైన్. దీనిని విశాఖ నుండి తొలగించి రాయఘడలో కలపడమంటే విశాఖపట్నం, ఉత్తరాంధ్ర ,ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయటమే. కేంద్ర నిర్ణయం వలన ఆంధ్ర ఊటీగా ప్రఖ్యాతిగాంచిన పర్యాటక కేంద్రం అరకు, ఒరిస్సా రాష్ట్రం రాయఘడ డివిజన్ కు వెళుతుంది. అరకును అభివృద్ధి చేయాలంటే ఒరిస్సా ప్రభుత్వం మీద ఆధారపడాల్సి వస్తుంది.ఈచర్య రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధికి, ఉపాధికి తీవ్ర విఘాతం కలిగిస్తుంది. కాబట్టి కేకే లైన్‌తో సహా పాత వాల్తేరు డివిజన్ మొత్తాన్ని విశాఖపట్నం కేంద్రంగా గల దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో కొనసాగించాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. భువన్నేశ్వర్, సికింద్రాబాద్ కేంద్రాల్లో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు ఉన్నాయి. విశాఖలో లేక ఉత్తరాంధ్ర నిరుద్యోగ యువత తీవ్ర కష్టాలో ఉన్నారు. విశాఖలో ఆర్ఆర్‌బి సెంటర్‌ను ఏర్పాటుచేయాలని జగ్గునాయుడు డిమాండ్ చేసారు.రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని, యువతకు పెద్దఎత్తున ఉపాధి పెంచుతామని రాష్ట్ర టిడిపి, జనసేన , బిజెపి కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది.కీలక పర్యాటక కేంద్రం అరకు ను రాయఘడ డివిజన్‌లో కలుపుతుంటే కూటమి నేతలు ఎందుకు నిలువరించడంలేదు ? విశాఖ డివిజన్‌కు పెద్దఎత్తున నిధులు సమకూరుస్తున్నది కేకేలైన్.దీనిని రాయఘడలో కలుపుతుంటే ఎందుకు నోరుమెదపడంలేదు ? కేకేలైన్‌ను విశాఖ డివిజన్‌లో రక్షించుకుంటే ఆదాయం తగ్గట్లు నిధులు కేటాయించమని కేంద్రాన్ని నిలదీసే నైతికహక్కు మనకుంటుంది. దీనిని ఎందుకు వదులుకుంటున్నారు ? రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు వెంటనే జోక్యం చేసుకోవాలి.అరకు, కేకే లైన్‌తో సహా వాల్తేరు డివిజన్ మొత్తాన్ని నూతన విశాఖ రైల్వే డివిజన్‌లో కొనసాగించుటకు, సౌత్‌కోస్ట్ రైల్వే జోన్ నిర్మాణం కార్యకలాపాలు సకాలంలో చేపట్టేందుకు అవసరమైన నిధులు కేంద్రం కేటాయించుటకు, విశాఖలో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు కేంద్రం ఏర్పాటుకు కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించాలని డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రజల అభీష్టానికి అనుగుణంగా పై చర్యలు తీసుకోకపోతే ప్రజాందోళన ఉధృతం కాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు. జిల్లా సెక్రటేరియట్ సభ్యులు ఆర్.కె.ఎస్.వి కుమార్ ప్రసంగించారు. జిల్లా కమిటీ సభ్యులు ఎం. సుబ్బారావు, ఉరుకూటి రాజు, ఎల్.జె.నాయుడు, యు.ఎస్.ఎన్.రాజు, పార్టీ నాయకులు పి వెంకటరెడ్డి, కె.పెంటారావు, బి. శ్రీనివాసరావు, టి. నూకరాజు, జి. అప్పలరాజు, జి. పోలేశ్వరరావు, ఎం.చంటి, జి.నరేష్, ఎస్.వాసు, జి.రామకృష్ణ, ఎం. చంటి, తదితరులు పాల్గొన్నారు.




# అంతర పంటల సాగు ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు.

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 08,** రైతులు ఒకే పంట మీదే ఆధారపడకుండా అంతర్ పంటల సాగు ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ములకలపల్లి మండలంలో కలెక్టర్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ముందుగా ములకలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మట్టితో తయారుచేసిన ఇటుకలు తో నిర్మించే ప్రహరీ గోడ పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ ప్రహరీ గోడ నిర్మాణానికి స్థానికంగా మట్టితో తయారుచేసిన ఇటుకలను ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పాతూరులో ఈదర మురళి అనే రైతు సాగు చేస్తున్నటువంటి ఫామ్ పౌండ్ లో చేపల పెంపకాన్ని పరిశీలించి, ఇంకా ఫామ్ పాండ్ అభివృద్ధి పరచటానికి మరియు ఏ రకం చేపల పెంపకం ద్వారా ఎక్కువ ఆదాయం చేకూరుతుందో తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఒక్క పంట పైనే ఆధారపడకుండా అంతర్ పంటగ చేపల పెంపకం, మునగ, నాటు కోళ్లు మరియు తేనెటీగల పెంపకం వంటివి సాగు చేయడం ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. ఈ అంతర పంటల సాగుకు ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మునగ పంట వేసుకున్న వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు సబ్సిడీలు అందుతాయని అదే విధంగా పంట చేనులో ఫారం ఫాండ్లు ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా తీయడం జరుగుతుందని ఈ ఫారం పాండ్లలో రైతులు చేపల పెంపకం చేసుకుంటే లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఎంపీడీవో రేవతి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి పాత పాల్వంచ దేవాలయాల నుండి చీరె, సారె.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 08,** తెలంగాణా రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన దేవాలయంగా కీర్తింపబడుతున్న శ్రీ కనకదుర్గ దేవాలయం (పెద్దమ్మతల్లి గుడి) ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ఈ నెల 10 వ తేదీన విగ్రహ ప్రతిష్టాపన జరుగుతున్న సందర్భంగా పాత పాల్వంచ లోని షిర్డీ సాయి బాబా, మైసమ్మ తల్లి దేవాలయాల నుండి జగన్నాధపురం లోని శ్రీ కనకదుర్గ అమ్మవారికి, శివునికి చీరె, సారె సమర్పించారు. శనివారం పాత పాల్వంచ లోని 9 దేవాలయాల నుండి పూజారులు పురాణం పవన్ కుమార్ శాస్త్రి, చిలుకూరు దినకర శాస్త్రిలి ల ఆధ్వర్యంలో చీరె, సారె, పట్టు వస్త్రాలు, సలివిడి పెద్దమ్మతల్లి కి సమర్పించారు. పాత పాల్వంచ నుండి అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు జగన్నాధపురం లోని పెద్దమ్మ తల్లికి సారె సమర్పణలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు.
ఈ కార్యక్రమాల్లో ఆయా దేవాలయాల కమిటీ బాధ్యులు ముత్యాల కోటేశ్వరరావు, వంగ రమేష్, మశానం శరత్, కోసూరి కిరణ్, మల్లేష్, ఆచార్యులు, బాదార్ల జోషి, మహీపతి రామలింగం, కందుకూరి రాము, చింతా నాగరాజు, నూతక్కి శ్రీనివాసరావు, గంధం నర్సింహారావు, నందా నాయక్, శివ, బానోత్ బాలాజీ, పాశం నర్సింహారావు, లోగాని సత్యం, జనార్ధన్ రెడ్డి, ముదిగొండ శ్రీను, ప్రభాకర్, గంధం వెంగళరావు, గడియకట్ట మహిళా భక్తులు, నిర్వాహకులులి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు కు సలాం అంటున్న జాలారిపేట ప్రజలు యువకులు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 08 :** విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు
బీచ్ రోడ్ లో ఉన్న గాంధీ బొమ్మ బ్యాక్ సైడ్ పొదలు.. ముల్లకంచెలు ఎక్కువగా ఉండి, అక్కడ అసాంఘిక కార్యక్రమాలు ఎక్కువగా జరగడానికి అవకాశాలు ఎక్కువగా ఉండేది. చీకటిగా ఉండి.. భయానిక వాతావరణం ఉండేది. దానిని గమనించిన విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్. వాటన్నిటిని తొలగించి మంచి లైటింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ముఖ్యంగా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు.. జరగకుండా తగిన చర్యలను తీసుకోవాలనే ఆదేశాల మేరకు.
జీవీఎంసీ కమిషనర్ జోన్ ఫోర్ మల్లయ్య నాయుడు మరియు ఇన్స్పెక్టర్ పోలీస్ వన్ టౌన్ జీడి బాబు వారి సిబ్బంది దగ్గరుండి స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టి.. క్లీన్ అండ్ గ్రీన్ గా చేయడం జరిగింది.
పోలీస్ శాఖ మరియు జీవీఎంసీ సిబ్బంది చేపట్టిన ఈ కార్యక్రమాన్ని.. ప్రజలందరూ వారి యొక్క ఆనందాన్ని మరియు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మంతెన వెంకటరామరాజు సలహాతో వసుధ ఫార్మా సంస్థ ఉద్యోగులు వివేకానంద సంస్థకు ఆర్థిక సహాయం



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 08 :** వసుధ ఫార్మా సంస్థ ఉద్యోగులు అందరూ డబ్బులు వేసుకొని వసుధ ఫార్మా సంస్థ చైర్మన్ మంతెన. వెంకట రామరాజు కి అందజేశారు. ఆయన సలహాతో వివిధ స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. దానిలో భాగంగా శ్రీ స్వామి వివేకానంద అనాధ ఆశ్రమమునకు, వివేకానంద అనాధ ఆశ్రమ ప్రధాన కార్యదర్శి ఉమాదేవి కి, సంస్థ ముఖ్య సభ్యులు పి . ఈశ్వరరావు కి 1,00,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వెంకట రామరాజు, వివేకానంద సంస్థ వారు చేస్తున్న సేవలను తెలుసుకొని, సంస్థ వారిని, సంస్థ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వసుధ ఫార్మా సంస్థ సభ్యులకు, వెంకటరామరాజు కి, వివేకానంద సంస్థ కృతజ్ఞతలు తెలియజేశారు, నిత్య అన్నదానాలు నిర్వహించడానికి, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయాన్ని అందించాలని, సేవా కార్యక్రమాలను మరింత విజయవంతంగా నిర్వహిస్తామని సంస్థ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వి . దానయ్య పాల్గొన్నారు.

# అరుణాచలం పుణ్యక్షేత్రంలో సాధు మహా పురుషులకు అల్పాహారాన్ని పంపిణీ చేస్తున్న వివేకానంద సంస్థ



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 08 :** శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారు, అరుణాచలం పుణ్యక్షేత్రంలో గల వాయు లింగం సమీపంలో గిరి ప్రదక్షణకు వెళ్లే దారిలో మానవసేవే- మాధవసేవ అనే వివేకానందుని స్ఫూర్తితో అరుణాచలంలో సాదు మహాపురుషులకు అల్పాహారాన్ని అందించి, వారి ఆశీస్సులను తీసుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ, వివేకానంద సంస్థ వారు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సంస్థ దర్శించుకుంటున్న అన్ని పుణ్యక్షేత్రాల్లో నారాయణ సేవలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శ్రీరామ్, రమా ప్రియ, జనని మొదలైన వారు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు టై-బెల్ట్-బ్యాచ్ లను పంపిణీ చేసిన కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్.




**సికె న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీనివాస్) ఫిబ్రవరి 8:** భువనగిరి పట్టణ 23వ వార్డు బోయవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాచ్, లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల మాదిరిగానే టై బెల్ట్ బ్యాచ్ లను ధరించాలని ఉద్దేశంతో ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు .బోయవాడ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మేము కౌన్సిలర్ గా గెల్పొందినప్పటి నుండి అనేక రకమైన మౌలిక వసతులను "ప్రొజెక్టర్ డిజిటల్ క్లాస్ రూమ్ లను,విద్యార్థిని-విద్యార్థులకు మోడల్ వాష్ రూమ్స్, మధ్యాహ్నం భోజనం పాఠశాలలోనే వండే విధంగా వంటగదిని,విద్యార్థులు చేతులు కడుక్కోవడానికి వాష్ బేషన్స్, వాటర్ ఫిల్టర్ భువనగిరి పురపాలక సంఘం ద్వారా మరియు ఏజీఐ గ్లాస్ ఫ్యాక్టరీ ద్వారా కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేయించడం జరిగింది అన్నారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్టీ పరమైన మరియు ప్రభుత్వ పరమైన ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన 23వ వార్డు ఇందిరానగర్ నుండి ప్రతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ 23వ వార్డు అంటేనే కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని వార్డులోని ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకుంటూ అట్టి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తారని అన్నారు రానున్న రోజుల్లో కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఉన్నతమైన పదవులను అలంకరించాలని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు అనిల్ కుమార్ రెడ్డి కి వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలనిఅన్నారు. ఈకార్యక్రమంలో దాతబీ- బండారి శివకుమార్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ,జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు రవి వర్ధన్ పచ్చులకట్ట సోమేశ్వర ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు సీనియర్ నాయకులు బండారు అశోక్ వర్ధన్ తోట మహేందర్ నువ్వుల రాజు కసర బోయిన సాయి బర్రె క్రాంతి బాబు భరత్ రేవంత్ సాయి గ్యాస్ చిన్న, వార్డు మహిళలు వద్దిగళ్ల ఉపేంద్ర చిట్టి సరోజ రాధిక మంజుల లావణ్య దీపా లక్ష్మి మనోహర సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంటలలో తెగుళ్ళు వచ్చి కనీసం పెట్టుబడి రాక నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

- రైతుకు జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం వారికి అండగా నిలవాలి.
- బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 08,** చర్ల మండల పరిధిలోని రాళ్ల గూడెం గ్రామ సమీపం లో గల మిర్చి తోటలను శనివారం బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల ఇన్చార్జ్ సామల ప్రవీణ్ సూచనల మేరకు మండల పార్టీ నాయకత్వం సందర్శించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు కొండ కౌశిక్ రైతాంగ సమస్యలను ఉదేశించి మాట్లాడుతూ మండల వ్యాపితంగా ఉన్న రైతాంగం మొత్తం ఆయా పంటల పై ఆరుగాలం కష్టం చేసి తిని తినక గంజి నీళ్లు తాగుతూ మండుటెండల్లో గొడ్డు చాకిరి చేస్తూ లక్షల రూపాయలను వడ్డీలకు అప్పులుతెచ్చి వారి ప్రాణాన్ని ప్రణంగా పెట్టి కుటుంబ సైతం ఆ పంటలు పండిస్తూ ఉంటారని ఆయన గుర్తుచేశారు. అలాంటి మిర్చి తోటలు ఇతరితర పంటలు రైతు కళ్ళముందే ఎర్ర తెగుళ్లు, ఆకు రాలుట, బొల్లి వైరస్లు, కాయలు సైతం రాలిపోయి నేల పాలు అవ్వుతుంటే ఆ రైతు పడే బాదా అంత ఇంత కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఎక్కడ చూసినా మిర్చి తోటలో ఎర్ర తెగుళ్ళచోకి పంట చేతికి రాక తెచ్చిన అప్పులు తీర్చ లేక రైతులు భయభ్రాంతులకు గురౌతున్నారని ఆయన అన్నారు.ప్రతీ పంట మీద నష్టం జరిగిన రైతుని ఈ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తద్వారా రైతాంగాన్ని కాపాడుకోవాలని వారు కోరారు. స్థానికంగా ఉన్న సమందిత అధికారులు తక్షణమే స్పందించాలని నష్టపోయిన రైతుల్ని ఆయా పంట నష్టాన్ని అంచనా వేసి వారికి అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.లేనియెడల నష్టపోయిన బాధిత రైతాంగాన్ని కాపాడుకునే దిశగా బహుజన్ సామాజ్ పార్టీ ఆధ్వర్యంలో రైతులందరిని పెద్ద ఎత్తున ఐక్యం చేసి ఉద్యమించడాని కి సైతం వెనకాడబోయేది లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు బి,కొండయ్య, రవణ,సందీప్, జి, పెంటయ్య, బి ఎన్ పీ పార్టీ చర్ల మండల కార్యదర్శి నక్కా, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే లో మెడల్స్ సాధించిన విద్యార్థులు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 08 :** వేదంతా విజిసిబి పోర్టు వారి ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ యువ లో భాగంగా క్యూన్ మేరీ గర్ల్స్ హై స్కూల్ కరాటే లో శిక్షణ పొందుతున్న ముగ్గురు విద్యార్థులు ఈరోజు విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్, పోర్ట్ స్టేడియం లో జరిగిన రెండవ ప్రపంచ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ అండర్-15 కాట, కుమ్మిటి ఈవెంట్స్ నందు పాల్గొని వివిధ స్థాయిలలో మెడల్స్ సాధించారు.పి.అరుణ జ్యోతి కటా లో గోల్డ్, కుమిటే లో సిల్వర్ , వి కీర్తన కటా లో బ్రాంజ్, కుమిటే లో సిల్వర్ , వి ప్రనీషా కటా లో బ్రాంజ్, కుమిటే లో బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ స్కూల్లో ఉచితంగా కరాటే లో శిక్షణ ఇచ్చి ఈ అవకాశాన్ని కల్పించిన వేదాంత విజిసిబి పోర్ట్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులను వేదాంత సి.ఎస్.ఆర్.హెడ్ శ్రీలక్ష్మి అభినందించారు. ఈ కార్ర్యమంలో విద్యార్థుల వెంట కోచ్ భార్గవి, ఆఫ్రో కోఆర్డినేటర్ అశోక్ పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల ప్రభావం మరియు సైబర్ క్రైమ్ ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం వన్ టౌన్ సిఐ జీడీ బాబు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 08 :** వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జీ.డి. బాబు ఆధ్వర్యంలో 08 ఫిబ్రవరి 2025 ఉదయం 11 గంటలకు మత్స్యకార సంఘాల నాయకులతో పాటు ప్రజల సమక్షంలో మత్తు పదార్థాల ప్రభావం మరియు సైబర్ క్రైమ్ ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా, ప్రజల భద్రత కోసం మీ కోసం మీ పోలీస్ అనే ప్రత్యేక కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కరపత్రం ద్వారా ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో 24/7 ఎప్పుడైనా పోలీసులను సంప్రదించవచ్చు అనే సందేశాన్ని తెలియజేశారు. ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు, మత్తు పదార్థాల వినియోగం, లేదా సైబర్ నేరాల గురించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

ఇన్స్పెక్టర్ జీ.డి. బాబు మాట్లాడుతూ, పోలీసు శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. ఎలాంటి సమస్య వచ్చినా, 24 గంటల పాటు ఎప్పుడైనా పోలీసులను సంప్రదించండి. ప్రజల సహకారంతోనే సమాజాన్ని నేరముక్తంగా మార్చగలం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘాల నాయకులు, యువత, మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించారు.

# మండల కేంద్రంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 8.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని. బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని కేకు కట్ చేసి పండ్లు పంపిణీ చేసి. అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు.

మీడియాతో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య, మండల నాయకులు మాట్లాడుతూ. కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే అయిన ఒక సంవత్సరంలోనే మూసి ప్రక్షాళనకు 250 కోట్లు నిధులు తెచ్చిన ఘనత ఎమ్మెల్యేదని, మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో సిసి రోడ్లు ఒక కోటి 50 లక్షల రూపాయలు తక్షణమే నిధులు కేటాయించిన అభివృద్ధి ప్రధాత అని మాట్లాడినారు .

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలకు అభిమానులకు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఐటిపాముల రవీందర్ సమక్షంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భీమ్లా నాయక్ ,గుండు దానయ్య ,బత్తిని లింగయ్య, కే సి రెడ్డి నీరజ రెడ్డి పులిపలుపుల రాములు గౌడ్ ఏనుగుల నరసింహ, కాడిగళ్ల రవి, బద్దం సంజీవరెడ్డి, జక్క జంగారెడ్డి,సహదేవు,కాసుల వెంకన్న,ప్రవీణ్,కొండూరు భాస్కర్, రేకల ప్రభాకర్, రేసు బుచ్చిరెడ్డి ,వరుణ్ బత్తినిసత్యనారాయణ, బేలిదే నాగేశ్వర్ ఉక్కుర్తి స్వామి జన్మదిన వేడుకలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు.

**యూత్ కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 8.** భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్బంగా వారికీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ వలిగొండ యూత్ నాయకులు సూది మహేందర్ రెడ్డి.

ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఆపదలో ఉన్నవారికి కొండంత భరోసాగా ఉంటూ రాబోయే కాలంలో మరింత ఉన్నతమైన పదవులో ఉండాలని కోరారు.

# కన్నులు పండువుగా, శోభాయమానంగా దేవిబెట్ట శ్రీ శ్రీ రంగస్వామి మహా రథోత్సవం.



**ఎమ్మిగనూరు గ్రామీణ, సి కే న్యూస్** కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు మండల పరిధిలోని దేవిబెట్ట గ్రామం లో వెలసిన మహిమన్వితుడు శ్రీ శ్రీ రంగస్వామి మహా రథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా భక్తులకు కనువిందు చేస్తూ శోభాయమానంగా సాగింది. ముందుగా మహా రథోత్సవం ముందు వేదంపండితులు వేదమంత్రాలతో హోమం నిర్వహించగా, గ్రామం లోని రెడ్డిమాను తిమ్మప్ప కుమారుడు రెడ్డిమాను బలరాముడు ఇంటి నుండి భాజా భజంత్రీలతో మహా రథోత్సవం ముందుకు తీసుకొని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ శ్రీ రంగస్వామి ఆలయం నుండి ఆలయ అర్చకులు శ్రీ శ్రీ రంగస్వామి ఉత్సవమూర్తిని నందికొళ్ళు, భాజా భజంత్రిలతో మహా రథోత్సవం వరకు తీసుకుని వచ్చి శ్రీ శ్రీ రంగస్వామి ఉత్సవమూర్తిని మహా రథోత్సవం పై ఆశీనులను చేశారు.హాజరైన అశేష

భక్తజనులు హోరోహర అంటూ చేసిన హర్ష ధ్వనులు మధ్య భక్తులకు కనువిందు చేస్తూ, రమణీయంగా, శోభాయమానంగా శ్రీ శ్రీ రంగస్వామి

మహా రథోత్సవం గ్రామీణ సీఐ మధుసూదన్ రావు నేతృత్వత్వంలో గ్రామీణ ఎస్ ఐ కె. శ్రీనివాసులు ఆధ్వర్యంలో తమ పోలీసు సిబ్బంది తో కల్పించిన బందోభస్తు మధ్య ప్రశాంతంగా సాగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ వెంకట్రామి రెడ్డి, టీడీపీ మండల నాయకులు దేవిబెట్ట సోమేశ్వర్ రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# ధర్మోజి గూడెం గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలి

**గ్రామ కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ కొయ్యడ సైదులు గౌడ్, ఊదరి నరసింహ**



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్)ఫిబ్రవరి 8:** చౌటుప్పల్ మండలం ధర్మాజీగూడెం గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జ్ కొయ్యడ సైదులు గౌడ్, ఊదరి నరసింహ హాజరై మాట్లాడుతూ మన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొంతం పద్మ, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, యూత్ గ్రామ శాఖ అధ్యక్షుడు డాకోజీ సతీష్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐతరాజు సత్తయ్య, ఊదరి ఎల్లయ్య, ఊదరి పెంటయ్య, ఎంగిలి భీమిరెడ్డి, దాసరి కిష్టయ్య, ఐత రాజు లింగస్వామి, ఊదరి లింగయ్య, ఊదరి శంకర్, చెన్నోజు విజయ చారి, వల్లబోతు బుచ్చయ్య, ఊదరి పోచయ్య, వల్లబోతు భాస్కర్, ఊదరి సోమయ్య, బట్టు ముత్యాలు, లింగాల వరదరాజు, దాసరి శేఖర్, ఐత రాజు శ్రీకాంత్, జంగం సందీప్, ఐతరాజు శివ,ఊదరి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా గర్భిణీ స్త్రీలకు సీమంతం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 08,** భద్రాద్రి కొత్తగూడెం బూర్గంపాడు మండలం సారపాక పరిధిలో గాంధీనగర్ లో శనివారం పోషణ మాసం కార్యక్రమం లో భాగంగా అంగనవాడి 2 కేంద్రంలో ఆరుగురు గర్భిణీ స్త్రీలకు. పూలు,పండ్లు, పసుపు కుంకుమలతో సీమంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ జగదాంబ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకుని ఆహారం గురించి ప్రోటీన్లు, మాంసకృతులు ఇనుము,ఆకుకూరలు ప్రతి నెల హెల్త్ చెకప్ చేయించుకోవాలని గవర్నమెంట్ హాస్పటల్లో నే డెలివరీలు అయ్యేటట్లు చూడాలని తెలియజేశారు. అలాగే ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా కళా జాతర బృందం పాటలతో గర్భిణీ స్త్రీలు తీసుకుని ఆహారం గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐటిసి ఎన్జీవోస్ సంస్థ వారు,గ్రామస్తులు ఐ సి డి ఎస్ సూపర్వైజర్ జగదంబ, అంగనవాడి టీచర్ ఈశ్వరి,రచన, తార, రమాదేవి గర్భిణీ స్త్రీలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమన్వయం తో పని చేయాలి
- 10 యేండ్లు పాలించిన కేసీఆర్ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిండు
- రైతును రాజు చేయాలన్న లక్ష్యం తో కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేసింది
- రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క



**సి కె న్యూస్ ములుగు జిల్లా ప్రతినిధి భార్గవ్:** ములుగు మండలం లోని ఇంచేర్ల ఎంఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ములుగు, వెంకటాపూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క
ఈ సందర్భంగా మాట్లాడుతూ
రాష్ట్రంలో ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు
ముఖ్యమంత్రి రేవంతరెడ్డి అభివృద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు నేను మంత్రి అయిన నాటి నుండి ఇప్పటి వరకు ములుగు నియోజక వర్గం లో సుమారు 30 కోట్ల సీడీఎఫ్ నిధులతో దళిత గిరిజన వాడల్లో సిసి రోడ్స్ డ్రైనేజీలు కల్వర్టు లు మంజూరు చెయ్యడం జరిగిందని అదే విధంగా ములుగు నూతన బస్ స్టాండ్ ఏటూరు నాగారం లో బస్ డిపో కు నిధులు 80 కోట్ల రూపాయలతో టూరిజం డెవలప్మెంట్ పంచాయితీ రాజ్ శాఖ నుండి బిటి రోడ్లకు సుమారుగా 310 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని ఇలా అనేక రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని
నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా దృష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు

కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీట్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుంది అని
రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, రూ.కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి వర్యులు సీతక్క గారు అన్నారు
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్పోర్ట్స్ లో ప్రతిభ చాటిన ఈమాస్ విద్యార్థి- ఘనంగా సన్మానించిన కాఫీ బడ్డీస్







**పలమనేరు నియోజకవర్గం ఫిబ్రవరి 8 సీకేన్యూస్:** పలమనేర్ పట్టణంలో గల, ఈమాస్ పాఠశాల యందు తొమ్మిదవ తరగతి చదువుతున్న, పీ మోక్షిత రెడ్డి ,జార?ండ్ రాష్ట్రం, రాంచీలో జనవరి 11 న జరిగిన, 68వ, నేషనల్ స్కూల్ గేమ్స్ 2025 నందు, లాంగ్ జంప్ ఈవెంట్లో, ఐదు మీటర్ల 32 సెంటీమీటర్లు లాంగ్ జంప్ చేసి సిల్వర్ మెడల్ సాధించి పలమనేరు ఖ్యాతిని ఉన్నత శిఖరాలపై నిలిపిన విద్యార్థిని మోక్షితారెడ్డి

ఈ మాస్ పాఠశాలలో స్పోర్ట్స్ లో విద్యార్థులు రాణిస్తూ ఉండడం గమనార్హం దీని వెనుక అక్కడి పీఈటీ మాస్టర్ మరియు స్పోర్ట్స్ కోచ్ గా పనిచేస్తున్న షేక్ జలాల్ బాషా కృషి ఎంతో ఉందనేది వాస్తవం ఆయన కృషితో పాటు స్కూల్ ప్రిన్సిపల్ కద్ లిన్ జాకబ్ మేడం ప్రోత్సాహంతోనే ఈ మెడల్ సాధించడం జరిగిందని మెడల్ గ్రహీత విద్యార్థి మోక్షిత రెడ్డి తెలియజేశారు

వీరందరి కృషిని గుర్తిస్తూ మోక్షితారెడ్డిని ఈరోజు పలమనేరు కాపీ బడ్డీస్ గ్రూపుకు చెందిన మిత్ర బృందం ఆ అమ్మాయికి స్పైక్ షూస్ బహుమతిగా ఇవ్వడంతోపాటు ఆ అమ్మాయికి తగు శిక్షణ ఇచ్చిన కోచ్ జలాల్ గారిని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో సాయి శ్రీ చైతన్య కాలేజ్ ప్రిన్సిపల్ కిషోర్ కౌన్సిలర్ బిఆర్సి కుమార్ ఉద్యోగ సంఘాల నేత లక్ష్మీపతి ఆర్మీ రామ్మూర్తి మార్కెట్ కమిటీ పూల లోకేష్ జలాల్ పాల్గొన్నారు

# సార్..మీకు రుణపడి ఉంటాం

- జీళ్ళచెరువుకు రూ.5.30 కోట్ల నిధులు మంజూరు చేసిన మంత్రి..
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సన్మానించి,ధన్యవాదాలు తెలిపిన జీళ్ళచెరువు కాంగ్రెస్ నాయకులు.



**కూసుమంచి, ఫిబ్రవరి 8,సి కె న్యూస్ ప్రతినిధి:** మాపై ప్రేమతో, అభిమానంతో ప్రజల సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో అడగ్గానే కాదనకుండా ఒక్క జీళ్ళచెరువు గ్రామానికి రూ.5.30 కోట్ల నిధులను మంజూరు చేసిన రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మేమంతా రుణపడి ఉంటామని జీళ్ళచెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గడిచిన పదేళ్ళలో భక్తులు పడుతున్న ఇబ్బందులను చెప్పగానే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిన్న తిరుపతిగా పేరుగాంచిన దేవాలయం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేశారని, మీ రుణం మర్చి పోలేనిదని తెలిపారు. ఈమేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కూసుమంచి మండలం, జీళ్ళచెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ మంత్రిని కలిశారు. చిన్న తిరుపతిగా పేరుగాంచిన కూసుమంచి మండలం జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి సహకరించి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు. తమరికి రుణపడి ఉంటామని, మా గ్రామం పై మరింత తమరి ఆశీస్సులు ఉండాలని, ఈ ఐదేళ్ళలో మా ఊరి రూపు రేఖలు మారిపోతాయనే నమ్మకం మాకు ఉందని అన్నారు. జీళ్ళచెరువు- మునిగేపల్లి వరకు బీటీ రోడ్డును మంజూరు చేయాలని మంత్రిని కోరారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు మంజూరు చేస్తానని హామినిచ్చారు. మీరు రాసిచ్చిన సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని, రాబోయే స్థానిక ఎన్నికల్లో మంచి మెజారిటీతో గెలిచి రావాలని సూచించారు. దీంతో కచ్చితంగా గెలుస్తామని హామినిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంకు వెళ్ళేందుకు రోడ్డు లేక గత పదేళ్ళ నుంచి ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి చేశామని తెలిపారు. ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి గుట్టమీదకు రెండు వరుసల రోడ్డు, డ్రైనేజీ, గుట్టపైన సుమారు 100 మీటర్ల మేర ప్లాట్ ఫామ్, కళ్యాణ మండపం పరం నిర్మాణానికి రూ.2కోట్లకు పైగా నిధులను మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దేవునితండా నుంచి కేశ్వాపురం, జీళ్ళచెరువు, గోపాలరావుపేట మీదుగా తల్లంపాడు వరకు, జీళ్ళచెరువు నుంచి మునిగేపల్లి వరకు బీటీ రోడ్డు కావాలని గత జీళ్ళచెరువు మీటింగ్ లో మంత్రికి వినతి చేశామన్నారు.దీంతో స్పందించి మొదటిగా దేవునితండా నుంచి తల్లంపాడు వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.3.15కోట్ల నిధులను మంజూరు చేశారని తెలిపారు. ఎన్నో ఏళ్ళ నుంచి ఎదురు చూస్తున్న మేము, మా ఊరి ప్రజల కోసం రూ.5.30కోట్ల నిధులను ఒకే సారి విడుదల చేసి, ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి గ్రామస్థుల తరుపున, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాలక సభ్యుల తరుపునా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఒక్క జీళ్ళచెరువు గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం సుమారు 7కోట్ల నిధులను విడుదల చేశారని తెలిపారు. మూడు నెలల వ్యవధిలో లోనే సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.65లక్షలు, మరో మూడు నెలల్లోనే సీసీ రోడ్లు, డ్రైనేజీలు, స్కూల్ భవనం కోసం రూ.75లక్షలను మంజూరు చేయగా, ఇప్పుడు బీటీ రోడ్ల నిర్మాణానికి రూ. 5.30కోట్ల నిధులను మంజూరు చేశారని తెలిపారు. జీళ్ళచెరువు ప్రజలందరు గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వానికి మద్దతు తెలపాలని కోరారు.

# శ్రీ సేవాలాల్ ఉత్సవ వేడుకకు చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన సేవలాల్ మండల కమిటీ





**ఫిబ్రవరి 08 ( సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల కేంద్రంలో వెలసిన శ్రీ సంత్ సేవాలాల్ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఆహ్వాన పత్రిక చేగుంట మండల సేవాలాల్ అధ్యక్షులు ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కి 14/2/2025 శుక్రవారం నాడు నిర్వహించే శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ వేడుకల్లో పాల్గొనాలని వారికి ఆహ్వానం పత్రిక అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చేగుంట మండల సేవలాల్ కమిటీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది

# ఎమ్మెల్యే జన్మదిన వేడుకల సందర్భంగా.

- భీమ లింగం దగ్గర శివలింగానికి ప్రత్యేక పూజలు ..
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం సంజీవరెడ్డి మరియు గ్రామ శాఖ ఆధ్వర్యంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 8.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామంలో . బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా భీమ లింగం దగ్గర శివలింగానికి పాలాభిషేకం ప్రత్యేక పూజలు అర్చన కార్యక్రమం ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి పేరున ప్రత్యేక పూజలు గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించినారు.
మీడియాతోనాయకులు మాట్లాడుతూ. కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే అయిన ఒక సంవత్సరంలోనే మూసి ప్రక్షాళనకు 250 కోట్లు నిధులు తెచ్చిన ఘనత ఎమ్మెల్యేదని, మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో సిసి రోడ్లు ఒక కోటి 50 లక్షల రూపాయలు తక్షణమే నిధులు కేటాయించిన అభివృద్ధి ప్రధాత అని కాల్వకు నూతనంగా షెటర్లు తో పునర్నిర్మాణం కాలువలో కల్వపూడిగా సొంత నిధులతో చేయించిన ఘనత ఎమ్మెల్యేదని మాట్లాడినారు .
. ఈ కార్యక్రమంలో బద్దం సంజీవరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశం సంగం గ్రామం కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు యూత్ సభ్యులు, మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడీ నాయకత్వానికి మద్దతు తెలిపిన ఢిల్లీ.

బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 8.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వర్కుడు పెల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ,
ఢిల్లీ ఎన్నికల్లో ప్రజలు ప్రధాని మోడీ నాయకత్వానికి మద్దతు తెలిపారని అన్నారు.
అవినీతితో ఢిల్లీ రాజకీయాలను కలుషితం చేసిన ఆమ్ ఆద్మీ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పారని తెలిపారు.

# పెద్దమ్మగుడి లో 3వ రోజు శ్రీ శివాలయ ప్రతిష్ట, మహాకుంభాభిషేక మహోత్సవాలు.

ఘనంగా ప్రతిష్టామూర్తుల గ్రామోత్సవము ఊరేగింపు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 08,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మ గుడి) నందు ఆవరణ లో నూతనముగా నిర్మించిన శ్రీ శివాలయంలో శ్రీ స్వామివారి, పరివార దేవతా సహిత జీవధ్వజ పాంచాహ్నిక దీక్షా ప్రతిష్టాపన మరియు అమ్మవారి పంచమ పుష్కర (షష్టాబ్ది) పూర్వక మహా కుంభాభిషేక మహోత్సవములు 06 ఫిబ్రవరి న ప్రారంభించబడినవి. 3 వ రోజు ప్రతిష్టా మహోత్సవములో "గణపతి పూజ, కర్మణ: మాణ్యాహవచనము, పంచామృతపంచగవ్య అధివానము, మూలమంత్ర హోమములు, ప్రతిష్టా మూర్తులకు పంచామృతాభిషేకమును నిర్వహించినారు. మహిళ భక్తులచే సామూహిక కుంకుమ పూజ నిర్వహించినారు. సామూహిక కుంకుమార్చన, చండీహోమం చతుర్దిక్షనహిత సర్వతో భద్ర మంట హోమములు, నీరాజన మంత్రపుష్పం చత్వుర్వేద స్వస్తి తీర్థప్రసాద వినియోగం జరిగినవి. "ఈ సందర్భంగా 100 మంది మహిళ భక్తులు పాత పాల్వంచ నుండి కాలినడకగా వచ్చి అమ్మవారికి సారె సమర్పించినారు. మధ్యాహ్నం ప్రభూత బలిహరణ అనంతరం కోలాటం, కేరళ బ్యాండ్ మరియు అమ్మవారి అవతరముల తో ప్రతిష్టా మూర్తుల గ్రామోత్సవము నిర్వహించినారు. ఇట్టి పూజ కార్యక్రమములను బ్రహ్మ శ్రీ అవధానుల శివ సంతోష్ కుమార్ శర్మ బృందం ఆధ్వర్యంలో నిర్వహించ బడినవి.
శనివారం గణపతి పూజ, కర్మణ: పుణ్యాహవచనము, పంచామృత పంచగవ్య అధివానము మూల మంత్ర హోమములు, అనంతరం తీర్థ ప్రసాద వినియోగము. సాయంత్రం నంబర హోమములు, అంగహోమములు, పుష్పాధివానము, వలాధివానము,



హిరణ్యాధివాసము, శయ్యాధివానము, నీరాజన మంత్రపుష్పం, చతుర్వేదన్వస్తి, అనంతరం తీర్థప్రసాద వినియోగం నిర్వహించబడును అని తెలిపారు.

# అఖండ విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు.

- ఢిల్లీ అయినా గల్లీ అయినా జనమంతా బీజేపీతోనే..
- ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు రిపీట్ కావడం ఖాయం.
- బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 08, అవినీతి, అక్రమాల పరిపాలనకు చరమగీతం పాడి అభివృద్ధికి కేరాఫ్‌గా నిలిచే బిజేపి పార్టీకి ఓటేసి అఖండ విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు బిజేపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ అయినా గల్లీ అయినా జనమంతా బీజేపీ తోనే ఉన్నారని, తెలంగాణలో త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు రిపీట్ కావడం ఖాయమని తెలిపారు. ఢిల్లీ ఎన్నికల్లో బిజేపి విజయం సాధించడం పట్ల శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కె.వి రంగా కిరణ్ మాట్లాడుతూ.. ఆమ్ ఆద్మీ పార్టీని చీపురుతో ఛీ కొట్టారని, కాంగ్రెస్ పార్టీ చేతిని చిదిమేశారని, ఎర్రకోట గడ్డపై కమలాన్ని వికసింపజేశారని తెలిపారు. ఢిల్లీ అయినా గల్లీ అయినా బీజేపీతోనే జనమంతా ఉన్నారని, ప్రధాని నరేంద్ర మోదీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి అమూల్యమైన ఓటు ద్వారా చాటిచెప్పిన ఢిల్లీ ప్రజలకు కృతజతలు తెలియజేసారు.

అక్రమ దందాలతో, లిక్కర్ స్కాంలతో జైలుకు పోయిన నాయకులు మాకొద్దని, నీతివంతమైన నరేంద్ర మోడీ పాలన ఢిల్లీలోనూ రావాలని ప్రజలు ఆకాంక్షించారని తెలిపారు. వార్ వన్ సైడ్ అన్నట్లుగా ఢిల్లీ ప్రజలు బీజేపీకే పట్టం కట్టారన్నారు. త్వరలోనే తెలంగాణలోని ఎమ్మెల్సీ సీట్లు కూడా బీజేపీ పరమే కాబోతున్నాయ్ అన్నారు. తెలంగాణలోని మేధావులు, పట్టభద్రులు, ఉపాధ్యాయులంతా ఆలోచించుకుని బీజేపీకి ఓటేయాలని బిజేపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్ కోరారు.

# రోడ్డు విస్తరణలో సమన్వయం లేదు పెబ్బేరు పట్టణ రోడ్డు బాధితులు



పెబ్బేరు ఫిబ్రవరి08 (సి కే న్యూస్)పెబ్బేరు పట్టణంలో వనపర్తి వెళ్లు రోడ్డు విస్తరణ పనుల్లో తమకు అన్యాయం జరిగిందంటూ కొందరు పెబ్బేరు పట్టణవాసులు శనివారం జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. రోడ్డుకు ఇరువైపులా 40 ఫీట్ల మేర డ్రైనేజీ, రోడ్డు నిర్మాణం చేపట్టాలని గత పాలకులు, మున్సిపల్ అధికారులు చెప్పారని తమ ఇళ్లను తొలగించుకుంటే ఒక్కో చోట ఒక్కోలా నిర్మాణం చేపట్టారని పట్టణ వాసులు తెలిపారు. అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై, కమీషన్లకు కక్కుర్తిపడి ఇష్టానుసారంగా లెక్కా, పక్కా లేకుండా రోడ్డు, డ్రైనేజీలు నిర్మిస్తున్నారని చెప్పారు.ఒక చోట 40 ఫీట్లు మరోచోట 37 ఫీట్లు, హైస్కూల్ రోడ్డు దాటిన తర్వాత 35 ఫీట్లలోనే డ్రైనేజీ నిర్మాణం చేస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు.40 ఫీట్లలో 5 ఫీట్ల సెట్ బ్యాక్ కూడా వదలలేదని, వెంటనే కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితులు ఫిర్యాదు చేశారు

## వడియరం ప్రభుత్వ పాఠశాలలో మాక్ పోలింగ్



ఫిబ్రవరి 08 ( సీ కే న్యూస్) చేగుంట :చెగుంట మండల్ వడియరం గ్రామంలో 08,02,2025 శనివారం నాడు, వడియారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో మాదిరి ఎన్నికలు నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి లీలావతి మేడం పర్యవేక్షణ లో పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీమతి పద్మ మేడం మరియు సీనియర్ ఉపాధ్యాయురాలు సునీత హెలెన్ మేడం గార్లు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమం లో 9 వ తరగతి విద్యార్థులు పాఠశాల అధ్యక్ష పదవికి పోటీ చేయగా.
బి, నందిని ( 51 ఓట్లు) కేవలం ఒక్క ఓటు మెజారిటీ తో గెలుపొందారు.
50 ఓట్లతో వై.మయూరి రెండవస్థానం లో నిలిచింది.
ఇట్టి మాదిరి ఎన్నికల్లో... 10 వ తరగతి విధ్యారులు ఎన్నికల సిబ్బంది గా వ్యవహరించారు . మధ్యాహ్నం వరకు పోలింగ్ నిర్వహించి సాయంత్రం వరకు కౌంటింగ్ చేసి రిజల్ట్ తెలియజేయడం జరిగింది . కార్యక్రమం అనంతరం విద్యార్థులకు అందరికీ అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది పాఠశాల ఉపాధ్యాయులు అందరి సహకారం తో ఈ కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించి...విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కల్పించగలిగాము అని ప్రధానోపాధ్యాయులు లీలావతి మేడం గారు తెలియజేయడం జరిగింది.

# ఘనంగా జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్- 2025 ముగింపు వేడుకలు.

మూడు రోజులు పాటు విజయవంతంగా జరిగిన స్పోర్ట్స్ మీట్లో గెలిచిన విజేతలను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 08,మూడు రోజుల పాటు జరిగిన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025 ముగింపు వేడుకలు జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ నందు ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ శాఖలోని అన్ని విభాగాల లో పనిచేస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ 100 మీటర్స్ పరుగు పందెం ఫైనల్ మరియు టగ్ ఆఫ్ వార్ ఫైనల్ మ్యాచ్ లను తిలకించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఎంతో ఉత్సాహంగా క్రీడా పోటీలలో పాల్గొని తమ ఆసక్తిని చూపినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఉత్కంఠ భరితంగా సాగిన కొన్ని క్రీడా పోటీలను చూసి సిబ్బంది లోని పోరాట పటిమను గమనించానని తెలిపారు. వయసుతో కూడా సంబంధం లేకుండా కొంతమంది అధికారులు,సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకంగా ఉందని తెలిపారు.ఈ స్పోర్ట్స్ మీట్లో విభాగాల వారీగా జరిగిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేసి వారికి మెడల్స్ ను అందజేశారు.పోటీ ప్రపంచంలో గెలుపోటములు సహజమని, క్రీడలలోనే కాదు జీవితంలో కూడా ఎదురయ్యే ఒడిదుడుకులను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు.స్పోర్ట్స్ మీట్ ను అద్భుతంగా ఏర్పాటు చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సబ్ డివిజన్ల వారీగా క్రీడాకారులు స్పోర్ట్స్ మీట్ ముగింపు పేరెడ్ తో ఎస్పీకి గౌరవ వందనాన్ని సమర్పించారు. భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ విజ్ఞప్తి మేరకు జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ యాన్యూవల్ స్పోర్ట్స్ మీట్ 2025 ను ముగిస్తున్నట్లుగా ప్రకటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని పోలీసు అధికారులు, సిబ్బంది తమ అనందత్సవాలను వ్యక్తపరిచారు.

# భారతీయ జనతా పార్టీ సంబరాలు చేగుంటలో



ఫిబ్రవరి 08 ( సీ కే న్యూస్ ) చేగుంట
చేగుంట మండల కేంద్రంలో శనివారం నాడు ఢిల్లీ ప్రజలు భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడం ఎంతో సంతోషకరమైన విషయమని చేగుంట మండల అధ్యక్షుడు చింతల భూపాల్,ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఢిల్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ దుందుభి మోగించడంతో మండల కేంద్రంలో భాజపా శ్రేణులు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చింతల భూపాల్ కార్యకర్తలను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అవినీతి అమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ ఓటర్లు వారి చీపురుతోనే ఊడ్చేశారన్నారు. కేజ్రీవాల్ అవినీతిపరుడు అని గుర్తించి ఢిల్లీ ఓటర్లు వారిని ఢిల్లీ పీఠం నుంచి దొబ్బేసి..ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులై ఢిల్లీ పీఠం ఎక్కించారన్నారు. ఇక కాంగ్రెస్ దేశంలో ప్రజలకు వ్యతిరేకంగా పోరాటాలు, ప్రజలకు అవసరం లేని మాటలు, ప్రజలు ఇక నమ్మరు అనే విషయం తేటతెల్లమైందన్నారు. . ఇక మన రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా బిజెపి విజయ దుందుభి మోగించాలని, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి,ఎన్నికలలో అత్యధిక సీట్లు గెలుచుకునే దిశగా ప్రయత్నం చేయాలని, సమైక్య భావనతో అందరం కలిసి పోరాడి మెజార్టీ సీట్లు సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు కరణం గణేష్ రవి కుమార్, అసెంబ్లీ కో కన్వీనర్ గోవింద్ కృష్ణ, ఉపాధ్యక్షులు మేకల రమేష్ ప్రధాన కార్యదర్శి కుమ్మరి నర్సింలు , బాహుబలి నాగరాజు, సీనియర్ నాయకులు రఘువీర్ , వేణు బిక్షపతి, సత్యం, సోమ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో అఖండ విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ.

సంబరాలలో పార్టీ శ్రేణులు...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 08,ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో అఖండ విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ. 27 సంవత్సరాల నిరీక్షణ అనంతరం అఖండ విజయం సాధించి ప్రతిపక్షాలకు చుక్కలు చూపించి ఢిల్లీ గడ్డపై కాషాయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పట్టణములో తపాసులు కలిసి. స్వీట్లు పంచి ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజ ధర్మ , జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి సతీష్. జిల్లా కౌన్సిల్ నెంబర్ నిడదవోలు నాగబాబు. మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్. మాజీ మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్రావు. ఓబీసీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ దేవరపల్లి వెంకటేశ్వరరావు. యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్. యువ మోర్చా జిల్లా కార్యదర్శి అన్నం హరీష్. యువమోర్చా మండల అధ్యక్షులు అన్నం సాయి లక్ష్మణ్. జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పిసి కేశవ్. పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎస్ కే సమీరా, గడ్డం శ్రీహరి ఉపాధ్యక్షులు సుదర్శన్. చిట్టి, పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు కరెంటు ఉచ్చులు అమర్చితే కఠిన చర్యలు తప్పవు

- "ఒక నిండు ప్రాణం విలువను వివరించిన పోలీస్ శాఖ.."
- "అక్రమ సంపాదన కోసం అమాయకులను బలి చేయకండి."
- "పలు రకాల అవగాహన కార్యక్రమాలపై సీఐ బండారి. కుమార్ ప్రత్యేక శ్రద్ధ.."

."ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్" వెంకటాపురం సిఐ బండారి. కుమార్ ఆధ్వర్యం లో మంగవాయి గామం లో కార్డాన్ అండ్ సెర్చ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది. గ్రామస్తులకు కరెంటు ఉచ్చులు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం రైతులకు పలు రకాల ప్రమాద హెచ్చరికల విషయమై ఆయన మాట్లాడుతూ
పంట రక్షణ కోసం లేదా వన్యప్రాణుల వేట కోసం విద్యుత్ తీగలు కరెంటు ఉచ్చులు అమర్చడం వలన మనుషుల ప్రాణాలు కోల్పోవడమే కాకుండా.. ఒక కుటుంబం కూడా రోడ్డున పడే పరిస్థితులు... అక్కడక్కడ జిల్లా వ్యాప్తంగా నెలకొంటున్నాయి... జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నటువంటి ఇలాంటి సంఘటనలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అక్రమ సంపాదన వైపు అత్యాశతో ఇలాంటి దుస్సహసాలపై ప్రయత్నించే వారి సమాచారం కూడా పోలీస్ శాఖకు అందించాలని ప్రజలను కోరారు... అనంతరం యువతకు పలు రకాల సూచనలు అందించారు.. అవగాహన సదస్సులో పోలీస్ వారు అందించినటువంటి ఆంక్షలు ఎవరైనా అద్దు మీరితే అనగా.. విద్యుత్ తీగలు, కరెంటు ఉచ్చులు, అమర్చోద్దని,అమర్చిన వారి పై105 బి. ఎన్. ఎస్., సెక్షన్135 ఎలక్ట్రిసిటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకో పడతాయి అని వివరించారు.. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి. కుమార్ మరియు వెంకటాపురం సబ్ ఇన్స్పెక్టర్ కె. తిరుపతిరావు తో సహా పలువురు సిబ్బంది పాల్గొన్నారు...




# ఢిల్లీ కోటపై ఎగిరిన కాషాయపు జెండా రెపరెపలు

బిజెపి పార్టీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 8. మీడియాతో మాట్లాడుతూ.. ఢిల్లీ కోట గడ్డమీద 27 సంవత్సరాల తర్వాత, కాషాయ కమలం జెండా ఎగిరిన శుభసందర్భంగా, తెలంగాణలో డబులు ఇంజన్ సర్కార్ ఏర్పడబోతోందని అన్నారు.

# నవ దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు..



సి కె న్యూస్ ప్రతినిధి కూసుమంచి, ఫిబ్రవరి 8:
కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో జరుగుతున్న వివాహ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంద్ర అంజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, గోపగాని వీరబాబు, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ హాజరై నవదంపతులను ఆశీర్వాదించారు. జీళ్ళచెరువు గ్రామానికి చెందిన పోలంపల్లి సాయి, అనురాధ వివాహ కార్యక్రమం స్థానిక కళ్యాణమండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులు నవదంపతులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో పెళ్ళి కుమారుడి మేనమామ ఐతగాని రమేష్, గ్రామస్థులు కుమ్మరకుంట్ల సత్యం , వల్లెపు గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## సీఎంగా వర్గానికి కొమ్ము కాస్తారా...

గతేడాది మణిపూర్‌లో జరిగిన అల్లర్లు ఎంతటి హింసకు దారితీశాయో.. ఎన్ని వందల మంది ప్రాణాలను తీసుకున్నాయో.. భారత్ మొత్తం చూసింది. అయితే.. ఆ అల్లర్ల వెనుక ఎవరున్నారు? హింసను ప్రేరేపించింది ఎవరనేదానిపై.. ఆ రాష్ట్ర సీఎం బీరెన్ సింగ్‌పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు ఆయన పేరుతో ఓ ఆడియో క్లిప్ వైరల్ అవడమే ప్రధాన కారణం. మెయితీలు, కుకీల మధ్య జరిగిన హింసను.. సీఎం బీరెన్ సింగే ప్రేరేపించారని లీకైన ఆడియో క్లిప్ హాట్ టాపిక్‌గా మారింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయుధాలను లూటీ చేసేందుకు.. మెయితీలకు అవకాశమివ్వండి అంటూ ఆదేశించే ఆడియో క్లిప్ వైరల్ అయింది. దాంతో వివాదం మరింత ముదిరింది.సీఎం బీరేన్ సింగ్ వ్యాఖ్యలతో సంబంధం ఉన్న ఆడియో టేపులు లీక్ అయ్యాయని ఆరోపిస్తూ.. కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దాంతో.. ఈ ఇష్యూని సీరియస్‌గా తీసుకొని సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. లీక్ అయిన ఆడియో క్లిప్‌లను.. హైదరాబాద్‌లోని స్వతంత్ర ఫోరెన్సిక్ ల్యాబ్.. ట్రూత్ ల్యాబ్స్ పరిశీలించింది. అందులోని వాయిస్.. సీఎం బీరెన్ సింగ్ గొంతుతో 93 శాతం మ్యాచ్ అయిందని.. కుకీ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు రిపోర్ట్ ఇచ్చారు. అదే.. ఇప్పుడు సంచలనం సృష్టిస్తోంది.కేంద్రం తరఫున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ఈ రిపోర్ట్‌పై అభ్యంతరం వ్యక్తం చేశారు. వైరల్ అయిన ఆడియో క్లిప్‌పై.. కేంద్ర ఫోరెన్సిక్ ల్యాబ్ పరిశీలనకు 3 వారాల గడువు కావాలని కోరారు. ఇలాంటి పిటిషన్ దాఖలు చేయడం వెనుక కుకీ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ఉద్దేశాన్ని సైతం ప్రశ్నించారు. వారికి సైద్ధాంతిక ధోరణులు, వేర్పాటువాదుల రకాలు ఉన్నాయని మెహతా వాదించారు. పిటిషనర్ ఉద్దేశం కేవలం ఇప్పుడున్న సున్నితమైన అంశాన్ని మరింత మరిగించడమేనన్నారు. పైగా.. ఈ కేసుని మణిపూర్ హైకోర్టు విచారించాలని ఆయన కోరుతున్నారు. అయితే.. ఈ కేసుని.. తాము విచారించాలా? మణిపూర్ హైకోర్టు విచారించాలా? అనేది తదుపరి విచారణలో నిర్ణయిస్తామని సుప్రీం ధర్మాసనం తెలిపింది.పూర్తి వాదనలు విన్న తర్వాత? సీఎం బీరెన్ సింగ్ ఆడియోకు సంబంధించి ఫోరెన్సిక్ రిపోర్ట్ అందించాలని.. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం.. ప్రభుత్వ ఫోరెన్సిక్ లాబొరేటరీ అథారిటీకు ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను మార్చి 24కు వాయిదా వేసింది. వాస్తవానికి.. ఏడాదిన్నర కాలంగా మణిపూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి.మెయితీలు, కుకీల మధ్య రేగిన ఘర్షణల్లో ఇప్పటివరకు 250 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఇప్పటికీ.. ఆ రాష్ట్రం అట్టుడుకుతూనే ఉంది. హింసని నిలువరించేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా ప్రయత్నిస్తోంది. ఓ వైపు సర్కార్ చర్యలు కొనసాగుతున్నా.. హింసను పూర్తిగా అణచివేయడంలో పూరి స్థాయిలో విఫలమవుతున్నారనే అభిప్రాయాలున్నాయి. ఇదే సమయంలో.. హింసను ప్రేరేపించేలా ముఖ్యమంత్రి బీరెన్ సింగ్‌పై ఆదేశాలిచ్చారంటూ వచ్చిన ఆరోపణలు.. ఈ సమస్యని మరింత క్లిష్టంగా మార్చాయి.రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉంటూ.. హింసాగ్నిని చల్లార్చేందుకు, శాంతిభద్రతల్ని కాపాడేందుకు ప్రయత్నించాల్సిన సమయంలో.. ఓ వర్గానికి కొమ్ము కాస్తూ.. వారి పట్ల సానుకూలతను వ్యక్తం చేయడం, హింసను ప్రేరేపించేలా ఆదేశాలిచ్చారనే ఆరోపణలు.. ఇప్పుడు దేశ రాజకీయ వర్గాల్లో దుమారం రేపుతున్నాయి. మణిపూర్‌లో రెండు వర్గాల మధ్య నెలకొన్న వైషమ్యాలు, హింస ఏ స్థాయికి చేరాయో అంతా చూశాం. ఇలాంటి సమయంలో.. సీఎం బీరెన్ సింగ్ చర్యలు మరింత హింసను పెంచేలా చేశాయనే వాదనలు వినిపిస్తున్నాయి.పైకి అంతా ప్రశాంతంగానే కనిపిస్తున్నా.. మణిపూర్ ఇంకా మండుతూనే ఉంది. అక్కడి వాతావరణమంతా.. నివురుగప్పిన నిప్పులానే ఉంది. ఘర్షణలు తగ్గినప్పటికీ.. మెయితీ, కుకీ, నాగ తెగల ప్రజలు కలిసి జీవించాలనే కల.. కొన్ని నెలల కిందటే చెదిరిపోయింది. పరస్పర విశ్వాసం కోల్పోయిన అక్కడి ప్రజలు నిస్సహాయంగా మారారు. హింసాత్మక అల్లర్లు ఆగిపోయి ఏడాదిన్నర దాటినా.. మణిపూర్‌లో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. ఇంకా.. మెయితీలు, కుకీ తెగలు రగిలిపోతూనే ఉన్నాయి. ఇంతలోనే.. సీఎం బీరేన్ సింగ్ పేరుతో ఆడియో క్లిప్ వైరల్ అవడం.. అందులో మెయితీలకు సానుకూలంగా మాట్లాడారనే ఆరోపణలతో.. హీట్ మరింత పెరిగింది. ఈ పరిస్థితుల నుంచి మణిపూర్ ఎప్పటికి బయటపడుతుందన్నదే ఇప్పుడు అంతుచిక్కని ప్రశ్నగా మారింది.మెయితీలు, కుకీ తెగల మధ్య భూమి, పలుకుబడి విషయంలో మొదలైన వివాదం.. రెండు జాతుల మధ్య హింసకు దారితీసింది. అది కాస్తా.. రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మార్చేసింది. ఈ భయానక పరిస్థితుల్ని భారత్ మొత్తం చూసింది. ఇప్పటికీ.. మణిపూర్‌లో ఆ రెండు తెగల మధ్య అంతర్యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఏడాదిన్నర కిందట అక్కడ అల్లర్లు చెలరేగినప్పుడు.. ఇండియన్ ఆర్మీ, పారామిలిటరీ బలగాలు, పోలీసులు.. హింసను ఆపేందుకు ఎంత ప్రయత్నించినా.. ఆ మంటలు చల్లారలేదు. ఆ సమయంలోనే పోలీసుల ఆయుధాల్ని దొంగిలించారు. అలా.. రెండు తెగల మధ్య ఘర్షణ.. మరింత హింసాత్మకంగా మారింది.మణిపూర్‌లో సంక్షోభం తలెత్తేందుకు అనేక కారణాలు ఉన్నాయి. సుమారు 35 గిరిజన తెగలున్నా.. ప్రధాన తెగలు మూడే. అవే.. మెయితీ, కుకీ, నాగ తెగలు. మణిపూర్ మొత్తం జనాభా 33 లక్షలు ఉంటే.. అందులో 53 శాతం మెయితీలే ఉన్నారు. వీరంతా.. రాష్ట్రం మధ్యలోని ఇంఫాల్ లోయలో నివసిస్తున్నారు. పైగా.. మణిపూర్‌లో ప్రభావవంతమైన వర్గంగా ఉన్నారు. ఈ కుకీ, నాగాతో పాటు ఇతర తెగలన్నీ కలిపి.. 47 శాతంగా ఉన్నారు. వీరంతా.. ఇంఫాల్ లోయ చుట్టూ ఉన్న కొండ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ప్రస్తుతం.. ఎస్సీ, ఓబీసీ హోదాతో ఉన్న మెయితీలు, నాగా, కుకీల మాదిరిగానే.. తమకు కూడా ఎస్టీ హోదా కావాలని కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ఇదే.. వివాదానికి దారితీసింది. మణిపూర్‌ని అట్టుడికిపోయేలా చేసింది.మెయితీల డిమాండ్‌కు సంబంధించి.. రాష్ట్ర ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలపాలని.. మణిపూర్ హైకోర్ట్ ఆదేశించింది. దీనిపై.. అప్పటికి ప్రభుత్వం స్పందించలేదు. ఒకవేళ.. మణిపూర్ సర్కార్ మెయితీలకు సానుకూలంగా స్పందిస్తే.. తమకు నష్టం జరుగుతుందని కుకీ, నాగ తెగలకు చెందిన వారు ఘర్షణ పడటంతో హింస మొదలైందనే వాదనలున్నాయి. ఇప్పటికే.. ప్రభుత్వంలో, సమాజంలో బాగా పలుకుబడి ఉన్న మెయితీల ప్రాబల్యాన్ని మరింత బలోపేతం చేస్తే.. కుకీలు ఎక్కువగా ఉండే కొండ ప్రాంతాల్లో భూములు కొనేందుకు, అక్కడే స్థిరపడేందుకు వారికి అనుమతించినట్లవుతుందని.. కుకీలు వ్యతిరేకిస్తున్నారు.అదీగాక.. 53 శాతం ఉన్న మెయితీల చేతుల్లో 10 శాతం భూమి ఉంటే.. 47 శాతం ఉన్న నాగ, కుకీ, ఇతర తెగల చేతుల్లో 90 శాతం భూమి ఉంది. ఇంఫాల్ లోయలో పెరుగుతున్న జనాభా, తరుగుతున్న వనరులు, నిరుద్యోగం, వలసలు, ఇతర కారణాలతో మెయితీలు కూడా కొండ ప్రాంతాలకు విస్తరించాలనుకుంటున్నారు. కానీ.. ఇప్పుడున్న చట్టాల ప్రకారం ఎస్టీలు మాత్రమే కొండ ప్రాంతాల్లో భూముల్ని కొనుగోలు చేయాలి. అందువల్ల.. తమకు కూడా షెడ్యూల్డ్ తెగ హోదా కల్పించాలనేది మెయితీల డిమాండ్. దీనిని.. కుకీ, నాగ తెగలు వ్యతిరేకిస్తున్నాయి.కుకీ తెగ ఆందోళనకు ఇతర కారణలూ ఉన్నాయి. మణిపూర్ ప్రభుత్వం డ్రగ్స్‌పై చేపట్టిన యుద్ధంతో.. తమ కమ్యూనిటీలను సమూలంగా నాశనం చేయాలని చూస్తోందని ఆరోపిస్తున్నారు. మయన్మార్ నుంచి పెరిగిన అక్రమ వలసలు కూడా ఉద్రిక్తతల్ని మరింత పెంచాయి. పెరుగుతున్న జనాభాతో.. రాష్ట్రంలో భూ వినియోగంపై ఒత్తిడి పెరిగింది. ఇలా.. అనేక కారణాలున్నాయి. అయితే.. అల్లర్లు చెలరేగిన తర్వాత.. అవి హింసాత్మకంగా మారేందుకు దారితీసిన పరిణామాలేంటనేదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారం ఇప్పుడు.. సీఎం మెడకే చుట్టుకునేలా ఉందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. మెయితీలకు అనుకూలంగా పనిచేసిందెవరు? కుకీ తెగకు వ్యతిరేకంగా నిలిచిందెవరు? సీఎం బీరేన్ సింగ్ ఆడియోలో నిజమెంత? అనేది తెలిస్తే గానీ.. ఈ సంక్షోభానికి ఎప్పుడు ఫుల్ స్టాప్ పడుతుందనే దానిపై స్పష్టత రాదంటున్నారు.

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

## చేపలు, కోడిగుడ్లు మంచివి

## క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

## వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు

సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.

కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.



**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది. లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు. పాలకూరలోనూ ఇవి లభిస్తాయి.

**క్యారెట్లు**

క్యారెట్లలోనూ విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుంది. పైన చెప్పుకున్న ప్రయోజనాలకు అదనంగా, ఇన్ఫెక్షన్ల నుంచి కూడా విటమిన్ ఏ రక్షణనిస్తుంది.

నానబెట్టిన బాదం గింజలను రోజూ ఉదయం తినాలి

పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి

స్ట్రెచింగ్ వ్యాయామాలతో నూ మంచి ఫలితాలు



# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.

**నిమ్మరసం కలిపిన నీరు**

మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.

## సౌందర్య శర్మ తన వంపులను చూపుతుంది



# స్టన్నింగ్ లుక్‌లో ప్రణీత.. ఫ్యాషన్ వీక్ లో అసలైన గ్లామర్ ట్రీట్



తెలుగు ప్రేక్షకులకు ప్రణీత సుభాష గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పనిలేదు. 'బావ' సినిమా ద్వారా టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ఈ సుందరి, తన అందంతోనే కాదు, అద్భుతమైన నటనతోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. 'అత్తారింటికి దారేది' చిత్రంలో సమంత తర్వాత స్పెషల్ పాత్ర పోషించిన ప్రణీత, తన క్యూట్ లుక్స్, ఎక్స్‌ప్రెషన్‌తో ఎంతగానో మెప్పించింది. ఆమె కెరీర్ ప్రారంభంలోనే వరుస అవకాశాలతో దూసుకెళ్లింది. ప్రణీత కెరీర్‌లో 'అత్తారింటికి దారేది', 'బ్రహ్మోత్సవం', 'సోగ్గాడే చిన్నినాయన', 'హలో గురు ప్రేమ కోసమే' వంటి చిత్రాలు తెలుగులో ఓ మంచి క్రేజ్ తెచ్చిపెట్టాయి. కాకపోతే, ఈ మధ్య కాలంలో ఆమె ఎక్కువగా తమిళ సినిమాల్లో కనిపించింది. కన్నడ చిత్రాలతో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ, స్టార్ హీరోల సరసన నటించే అవకాశాలను అందిపుచ్చుకుంది. ఇటీవల ప్రణీత తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన తాజా ఫోటోషూట్, సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఆమె దుబాయ్ ఫ్యాషన్ వీక్‌లో పాల్గొని మెరిసిపోతున్న ఫోటోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. గ్లామరస్ గౌన్‌లో, మెరిసే డ్రెస్‌లో ఆమె లుక్ యాప్ట్‌గా అనిపిస్తోంది. సొగసైన మేకప్, స్టైలిష్ హేర్‌స్టైల్‌తో ప్రణీత ఫ్యాషన్ ఐకాన్‌గా నిలిచింది. ఆమె వేసుకున్న డ్రెస్ లుక్, డిజైనింగ్ అందరినీ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పెళ్లి తర్వాత ఆమె కెరీర్‌కు గ్యాప్ ఇచ్చినా, మళ్లీ రీ-ఎంట్రీ ఇస్తుందా? అన్న ప్రశ్న అభిమానుల్లో ఉంది. ప్రస్తుతం ఆమెకు కూతురు, కుమారుడు ఉన్నాడు. అయినప్పటికీ ప్రణీత తన గ్లామర్‌తో, స్టన్నింగ్ లుక్స్‌తో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఆమె ఫ్యామిలీ లైఫ్‌ను ఆస్వాదిస్తూ, మరోవైపు ఫ్యాషన్ రంగంలోనూ తనదైన స్టైల్‌ను చూపిస్తోంది. టాలీవుడ్ లో ఆమె మళ్లీ రీఎంట్రీ ఇస్తుందా? లేదా మోడలింగ్, ఫ్యాషన్ ఫీల్డ్‌కి పరిమితం అవుతుందా? అన్నది చూడాలి.

## సోనాల్ చౌహాన్ సంప్రదాయ లుక్స్



# ఎన్టీఆర్ కోసం నీల్ భారీ సెటప్..!



దేవర తర్వాత ఎన్టీఆర్ బాలీవుడ్ లో వార్ 2 సినిమా చేస్తున్నాడు. హృతిక్ రోషన్ తో స్క్రీన్ షేర్ చేసుకుంటున్న తారక్ ఆ సినిమాలో తన మార్క్ చూపించాలని ఫిక్స్ అయ్యాడు. ఇక ఈ సినిమా తర్వాత ప్రశాంత్ నీల్ తో ఎన్టీఆర్ సినిమా ఉందని తెలిసిందే. లాస్ట్ ఇయర్ పూజా కార్యక్రమాలు జరుపుకున్న ఈ సినిమా ఎప్పుడు మొదలవుతుందా అని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఎన్టీఆర్ కోసం ప్రశాంత్ నీల్ భారీ సెటప్ ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలుస్తుంది. సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ ఫ్యాన్స్ కి ఫుల్ కిక్ ఇస్తుంది. ఇప్పటికే ఎన్టీఆర్ నీల్ సినిమాలో మలయాళ స్టార్ టోవినో థామస్ నటిస్తాడన్న టాక్ వినిపిస్తుంది. హీరోగా డిఫరెంట్ సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నాడు టోవినో థామస్. ఐతే అతను తారక్ సినిమాలో భాగం అయితే సినిమాకు స్పెషల్ క్రేజ్ వస్తుంది. ఇక లేటెస్ట్ గా మరో మలయాళ యాక్టర్ కూడా ఈ సినిమాలో ఉంటారని టాక్. మలయళంలో బిజూ మీనన్ కి ఉన్న క్రేజ్ తెలిసిందే. ఆయన కూడా ఎంచుకున్న పాత్రని పర్ఫెక్ట్ గా చేస్తూ అదరగొట్టేస్తారు. ఎన్టీఆర్ నీల్ సినిమాలో బిజూ మీనన్ కూడా ఒక ఇంపార్టెంట్ రోల్ చేస్తారని తెలుస్తుంది. కె.జి.ఎఫ్ తో పాన్ ఇండియా లెవెల్ లో డైరెక్టర్ గా తన సత్తా చాటిన ప్రశాంత్ నీల్ సలార్ 1 తో కూడా తన స్టామినా ప్రూవ్ చేసుకున్నాడు. ఇక ఎన్టీఆర్ సినిమా కోసం మరో సరికొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్నాడని తెలుస్తుంది. ఎన్టీఆర్ తో నీల్ సినిమా ఎలా ఉంటుందా అని ఆడియన్స్ సూపర్ ఎగ్జైట్ అవుతున్నరు. తెలుస్తున్న సమాచారం ప్రకారం ఈ సినిమా మార్చి నుంచి సెట్స్ మీదకు వెళ్తుందని అంటున్నారు. అంతేకాదు సినిమాలో కన్నడ భామ రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తుందని టాక్. సో ఎన్టీఆర్ నీల్ ఈ ఇద్దరు కలిసి చాలా పెద్ద ప్లానే వేస్తున్నట్టు తెలుస్తుంది. కథ బలంగా ఉంటేనే పాత్రదారులను కూడా స్టార్స్ ని తీసుకుంటారు. వెయిట్ ఉన్న కథ అదిరిపోయే పాత్రలు కాబట్టే టోవినో థామస్ కానీ, బిజూ మీనన్ కానీ నీల్ ఎన్ టీ ఆర్ సినిమాలో చేస్తున్నారని చెప్పొచ్చు. తప్పకుండా ఈ కలయికలో వస్తున్న సినిమా పాన్ ఇండియా లెవెల్ లో ఎన్ని సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి.